# కడప-అన్నమయ్య
# వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
శనివారం 15 నవంబర్ 2025





ఇండియన్ ఇండస్ట్రీస్ కన్ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 14, 15 తేదీలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న భాగస్వామ్య సదస్సులో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం నాడు ప్రారంభమైనా ఈ సదస్సులో ప్రారంభ కార్యక్రమంతో పాటు వివిధ రంగాలపై 18 ప్లీనరీ సెషన్లు నిర్వహించనున్నారు.

## తొలగించిన యమున కిడ్నీ ఏమైనట్లు..?

**బెంగుళూరు డాక్టర్ దొరికితేనే కేసు పురోగతి**

**రెండు బృందాలతో గాలిస్తున్న పోలీసులు**



యమున ( ఫైల్ ఫోటో )

మదనపల్లెక్రైమ్, నవంబర్ 14 ప్రభాతవార్త.

కిడ్నీ రాకెట్ ఉదంతంలో ప్రాణాలు కోల్పోయిన యమున కు సంబంధించిన కిడ్నీ ఎక్కడుందో అంతుచిక్కడం లేదు. బెంగళూరు కు చెందిన ఓ యూరాలజి డాక్టర్ మదనపల్లె కు వచ్చి గ్లోబల్ హాస్పిటల్ లో యమున కు కిడ్నీ ఆపరేషన్ చేసి కిడ్నీని తొలగించారని పోలీసులు చెబుతున్నారు. ఆ కిడ్నీ గోవాకు చెందిన రంజన్ నాయక్ తో బేరం కుదుర్చుకున్నట్లు సమాచారం. అయితే కిడ్నీ ఆపరేషన్ చేసిన బెంగుళూరు డాక్టర్ పరారీలో ఉండడంతో యమున కు తొలగించిన కిడ్నీ విక్రయించారా లేక, బెంగుళూరు లోనే ఎవరికైనా అమర్చారా.. లేక గోవా కు పంపారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. కిడ్నీ ఎవరికి చేరవేశారన్నది బెంగుళూరు డాక్టర్ దొరికితేనే తెలుస్తుందని పోలీసులు చెబుతున్నారు. పరారీలో ఉన్న అతనికి కోసం రెండు బృందాలు గాలిస్తున్నాయని, త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ మహేంద్ర తెలిపారు. కాగా కిడ్నీ రాకెట్ కేసులో ఉన్న డాక్టర్ ఆంజనేయులు, టెక్నీషియన్లు బాలరంగుడు, మెహరాజ్, పద్మ, సత్య, సూరిబాబులను డీఎస్పీ కార్యాలయం లో విచారిస్తూ పలు విషయాలను రాబడుతున్నారు.

# పంటల సస్యరక్షణ, వాతావరణ మార్పులపై సాంకేతిక పర్యవేక్షణ అవసరం

**కడప, నవంబర్ 14 ప్రభాతవార్త**

ఉద్యాన పంటల సస్యరక్షణ, వాతావరణ మార్పుల పర్యవేక్షణకు నూతన నూతన సాంకేతిక పరిజ్ఞానం మేళవింపు ఎంతో అవసరం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అభిప్రాయపడ్డారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో మైక్రో ఇరిగేషన్ ఉద్యాన పంటలకు ఐఓటీ సాంకేతికతను వినియోగించే దిశగా క్రాపిన్ సంస్థ ప్రతినిధులతో వర్చువల్ గా, ఫసల్ సంస్థ ప్రతినిధులతో నేరుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ముందుగా క్రాపిన్ టెక్నాలజీ సొల్యూషన్స్ అనే మరో సంస్థ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వీసీ ద్వారా సమీక్షించారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా పండించే పంటలకు అవసరమయ్యే నూతన సస్యరక్షణ పర్యవేక్షణ చర్యలను చేపట్టే నూతన డివైజ్ కు సంబంధించిన వివరాలను ఆ సంస్థ ప్రతినిధులు ప్రవీణ్ రెడ్డి, నీరజ్ సాహు, వరుణ్ బానోత్ లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం ఫసల్ సంస్థ ప్రతినిధులు ఆ సంస్థ అభివృద్ధి చేసిన ఐఓటీ ఆధారిత స్మార్ట్ వ్యవసాయ పరికరాల వినియోగం, వాటి ప్రయోజనాలు, అలాగే ఉద్యాన పంటలు మరియు కూరగాయ పంటల్లో ఆటోమేటెడ్ ఇరిగేషన్-ఫర్టిగేషన్ సిస్టమ్ అమలు విధానాలపై జిల్లా కలెక్టర్ కు సమగ్రంగా వివరించారు. మట్టి తేమ, ఉష్ణోగ్రత, ఆర్ద్రత, ఆకు తేమ తదితర కీలక సమాచారాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతులకు శాస్త్రీయ సాగుపై చేపట్టాల్సిన నిర్ణయాలను తీసుకునేలా సహకరిస్తున్న ఐఓటీ డివైజ్ సాంకేతిక పరికరం డ్రిప్ ఉపయోగించే ఉద్యాన రైతులకు ఎంతో ఉపయోగపడగలదని భావించారు. నూతన సాంకేతిక నీటి వినియోగ సమర్థతను పెంపుదల చేయడంతో పాటు ఎరువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందన్నారు. వ్యాధుల ముందస్తు హెచ్చరికల ద్వారా పంటలకు రక్షణ, అలాగే పంట దిగుబడిలో పెరుగుదల వంటి ప్రయోజనాలు అందిస్తుందని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక ఐఓటీ వ్యవసాయ సాంకేతికతను అభినందిస్తూ రైతులకు విశేషంగా ఉపయోగపడగలదని తెలిపారు. మైక్రో వెదర్ స్టేషన్స్, ఇరిగేషన్, డీసీజ్ మొదలైన పరిస్థితులను కనుగొనేందుకు జిల్లా ఉద్యానశాఖ మరియు వ్యవసాయశాఖ అధికారులు ఈ సాంకేతికతను రైతులకు కూడా పరిచయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రానాయక్, జిల్లా ఉద్యానశాఖ అధికారి సతీష్ కుమార్, ఏపీఎంఐపి పీడి వెంకటేశ్వర రెడ్డి, నేచురల్ ఫార్మింగ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, నీతి ఆయోగ్ యంగ్ ప్రొఫెషనల్స్, ఫసల్ టీమ్ తరఫున అనిల్ నాయక్ (స్టేట్ హెడ్), విగ్నేష్ (టెర్రిటరీ మేనేజర్), ప్రదీప్ (ఏరియా సేల్స్ ఆఫీసర్-కడప) తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలు ఆర్థిక సామాజికంగా అభివృద్ధి చెందాలి



తరుణ్ యాదవ్ ఐపీఎస్ ను సన్మానిస్తున్న ఎంపీడీవో అను శాఖల అధికారులు

**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త**

రాయలసీమలో జిల్లాలోని గ్రామాలు ఆర్థికంగా సామాజికంగా ఎంతో అభివృద్ధి చెందాలని ట్రైని ఐపీఎస్ అధికారులు తరుణ్ యాదవ్ ఐపిఎస్ హర్షవర్ధన్ ఐ ఎఫ్ ఎస్ లు పేర్కొన్నారు మూడు రోజులుగా మండలంలోని బి ఎర్రగుడి కోనంపేట లక్కిరెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించి జీవన విధానము , జీవనోపాధి కల్పన గ్రామాలు అభివృద్ధి పంచాయతీలు విధి విధానాలు భూ సమస్యలు రెవిన్యూ విధానం సమస్యలపై పై మూడు రోజులు ప్రజలతో ముఖాముఖి అయ్యారు శుక్రవారం గ్రామాల్లోని సమస్యలపై ఆరా తీసి చివరి రోజున స్థానిక ఎంపీడీవో సభా భవనంలో నలగురు ట్రైన్ కలెక్టర్లకు ఎంపీడీవో రెడ్డయ్య అన్ని శాఖల అధికారులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలు చాలా గ్రామాలు ఎనుకబడి ఉన్నాయని ఈ గ్రామాలు సామాజికంగా ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందాలని వారు అన్నారు ప్రభుత్వాలు ఇలాంటి గ్రామాలపై దృష్టి చారించి అభివృద్ధి బాటలో నడిపించాలన్నారు కొన్ని గ్రామాలు అటవీ ప్రాంతంలో నివసిస్తున్న వారిపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టి వారి అన్ని విధాల అభివృద్ధి బాటలో నడిపించాలన్నారు ముఖ్యంగా అడవి ప్రాంతంలో నివసించే వారికి విద్యా విధానంలో మార్పులు తెచ్చి వారిని అన్ని విధాల అభివృద్ధి జరపాలన్నారు ఈ కార్యక్రమంలో తన్మై జాహస్, ఐ ఆర్ ఎస్, సౌరబ్ కుమార్ ఐ ఆర్ ఎస్, వినీత్ జాదవ్ ఐ ఆర్ ఎస్ డి ఆనంద్ ఐ ఆర్ ఎం ఎస్ లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు చక్రే నాయక్ వెంకటసుబ్బయ్య ఈవోపీఆర్డి ఉషా రాణి అని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు త్వరలో అధునాతన విమానయాన సేవలు

**కడప, నవంబర్ 14 ప్రభాతవార్త:**

జిల్లా ప్రజలకు త్వరలో అధునాతన విమానయాన సర్వీసులు చేరువ కానున్నాయని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి తోపాటు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్, కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పొదార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కడప ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్టు నూతన టర్మినల్ బిల్డింగ్ కు నూతన రహదారుల ఏర్పాటు, అధునాతన స్నాక్ బార్ ఫుడ్ ఫెసిలిటీ, ఎయిర్ పోర్ట్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు, మెరుగైన కార్గో సర్వీసులు, వాణిజ్య పరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (ఎఫ్.టీ.ఓ.) ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెన్స్, రిపేర్ ఓవరాల్ (ఎం.ఆర్.ఓ.) తదితర అంశాలపై ఎయిరోడ్రమ్ చైర్మన్, కమిటీ సభ్యులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.. కడప విమానాశ్రయ అభివృద్ధిలో భాగంగా గతంలో చేసిన ప్రతిపాదనల ఆమోదం మేరకు.. ఎయిర్ పోర్ట్ విస్తరణకు 75 ఎకరాల భూసేకరణ, నైట్ ల్యాండింగ్ కోసం సదుపాయాలు, న్యూ టెర్మినల్ బిల్డింగ్ ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని ఈ విషయం జిల్లా ప్రజలకు శుభపరిణామం అన్నారు. అంతే కాకుండా ప్రయాణీకుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించేలా.. ఎయిర్ పోర్టులో ఒక ప్యాసింజర్స్ సలహాల బాక్సు ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎయిర్ పోర్టు ఎంట్రన్స్ వద్ద బస్ స్టాప్ ను ఏర్పాటు చేయాలని కమిటీ దృష్టికి తెచ్చారు. అంతేకాకుండా ఎయిర్ పోర్టు ప్రధాన ద్వారం నుండి టెర్మినల్ భవనం వరకు ప్రయాణీకులను చేర్చేందుకు ఎంపీ నిధుల ద్వారా ఆరు సీట్ల బ్యాటరీ కార్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ వెళ్ళలాంటే ఎప్పుడూ టికెట్స్ ఫుల్ అవుతున్న సందర్భాలు ఉన్నాయని ఆ పరిస్థితిని అధిగమించేందుకు అదనంగా ఇంకో విమాన సర్వీసును కూడా అందించేందుకు ఇండిగో ఎయిర్ లైన్స్, కేంద్ర ప్రభుత్వాన్ని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వారిని కూడా కోరుతామన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పౌర విమానయాన సేవారంగంలో ప్రయాణీకుల అనుభవాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని.. భారతీయ విమానాశ్రయాలను ఉన్నత ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయికి దీటుగా అభివృద్ధి చేస్తోందన్నారు. ఆధునిక జీవనశైలికి అనుగుణంగా విమానాశ్రయాల్లో ప్రయాణీకులకు సౌకర్యాలను మెరుగు పరుస్తోందన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ అభివృద్ధి పనుల్లో భాగంగా.. ఎయిర్ పోర్ట్ అథారిటీ, ఆర్‌బి, నేషనల్ హైవే, పోలీస్ శాఖలు జాయింట్ కమిటీగా ఏర్పాటై.. అందుకు సంబంధించిన రోడ్లు, రవాణా వ్యవస్థ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తుందన్నారు. మౌలిక సదుపాయాల్లో భాగంగా.. ప్రధానంగా మెరుగైన రోడ్లు, నిరంతర నీటి సదుపాయాలను కల్పించాలన్నారు. ఏపీఎస్పీఎస్ లో భాగంగా కొరత ఉన్న భద్రతా సిబ్బందిని కుడా పూరించేందుకు సహకారం అందిస్తామన్నారు. ఏరో డ్రమ్ లో భద్రతా వాహనాల ఏర్పాటు కోసం.. రెవెన్యూ, కడప మున్సిపల్ కార్పోరేషన్, పోలీసు శాఖల సమన్వయ నిర్ణయంతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఎయిర్ పోర్ట్ పరిసరాలను స్వచ్ఛంగా, పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంలో కడప మున్సిపల్ కమిషనర్, పంచాయతీ రాజ్ శాఖలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ భవన నిర్మాణ పనుల్లో భాగంగా పర్యావరణానికి ఎలాంటి అంతరాయం కలగకుండా ఏరో డ్రమ్ నిర్మాణ పనులను చేపట్టేందుకు సంబందిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరపున, జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. ఎయిర్ పోర్టు పరిధిలో అన్ని రకాల భద్రతా చర్యలతో పాటు.. ఎయిర్ పోర్టు ఎదురుగా.. నేషనల్ హైవే మీద వాహనాల వేగాన్ని అరికట్టే చర్యలను కూడా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయిర్ పోర్ట్ డిజిఎం లు రాజేశ్వర్, తిరుమల మురగన్, ఆపరేషన్ ఇంచార్జ్ దామోదర్, సభ్యులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు**



పార్టీ క్యాడర్ సమావేశంలో మాట్లాడుతున్న జగన్ రాజు

**రాజంపేట, నవంబర్14 ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం అని తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. ఇక ప్రతి వారం ప్రజా దర్బార్ నిర్వహిస్తాం అన్నారు. శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆయన పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, సీఎం ఆదేశాల మేరకు ప్రజలతో మమేకం అయ్యేందుకు వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అర్జీదారుల సమస్యలను ఓపికగా విని అయన వారి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధికంగా భూ ఆక్రమణలు, భూమి ఆన్లైన్ సమస్యలు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు సంబంధించి ఉన్నాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్ పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి జీవీ సుబ్బరాజు ,పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. టిడిపి కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా... తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక, మీరు గెలిపిస్తేనే పార్టీ గెలుస్తుందని, పార్టీ నాయకులను, కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం నియోజకవర్గ స్థాయి రాష్ట్ర, పార్లమెంట్, మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ అధ్యక్షులు, కన్వీనర్లతో పార్టీ సమీక్ష సమావేశం ఆయన నిర్వహించారు. నిజాయితీ నిబద్ధతతో పని చేసే వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, పార్టీ అధిష్టానం అప్పజెప్పిన బాధ్యతలను సమిష్టి కృషితో నెరవేరుద్దాం అని పార్టీ శ్రేణులకు అయన పిలుపునిచ్చారు. టిడిపి ఆవిర్భావం ప్రజల మన్ననలు పొందిన పార్టీగా నిలవడానికి కారణం పార్టీ కార్యకర్తల కష్టమేనని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలు సత్తా చాటే సమయం ఆసన్నమైనదని ఆయన గుర్తు చేశారు.

# విద్యా హక్కు చట్టాన్ని సవరించండి

**పులివెందుల, నవంబర్ 14, ప్రభాతవార్త :**

విద్యా హక్కు చట్ట సవరణ ద్వారా ఇన్ సర్వీసు టీచర్లను టెట్ నుండి మినహాయించేలా కృషి చేయాలని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి కడప జిల్లా ఎస్టియు శాఖ అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి మరియు పులివెందుల ప్రాంతీయ నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎమ్మెల్సీ స్వగృహంలో ఎస్టియు నాయకులు కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తో వారు వివరిస్తూ 25 నుంచి 30 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో సర్వీస్ కలిగిన వారు కూడా నేడు మరల టెట్టు పరీక్ష రాసి అర్హత నిరూపించుకో వాల్సిన అవసరం ఏముందని విద్యా హక్కు చట్టంలోని 23వ సెక్షన్ ను సవరించేలా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి లక్ష ఇరవై వేల మంది ఉపాధ్యాయుల సమస్యను తీసుకెళ్లాలని ఈ లోపు రాష్ట్ర ప్రభుత్వం కూడా రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో వేయాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఒకవైపు న్యాయపోరాటం చేస్తూనే మరోవైపు చట్టసభల్లో పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని ఎస్టియు నాయకులు ఎమ్మెల్సీ నీ కోరారు. అలాగే అశాస్త్రీయమైన లోపబోయిష్టమైన విధానంలో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలు నిర్వహించబడు తున్నాయని ప్రథమ్ అనే ఎన్జీవో ఈ ప్రశ్న పత్రాలు తయారు చేయడం వలన పాఠ్యపుస్తకాలలోని కంటెంట్ కు ప్రశ్నాపత్రాలకు సంబంధమే లేదని ఒకటి మరియు రెండు తరగతుల విద్యార్థికి 8 పేజీల ప్రశ్నాపత్రం 80 మార్కులకు ఇచ్చి రెండున్నర గంటలో రాయమనడం ప్రతి ప్రశ్న అప్లికేషన్ మెథడ్ లో ఉండటం పాఠ్యపుస్తకాలలోని అంశాలు కాకుండా ఇతర అంశాలు పరీక్షలకు రావడం ఫలితంగా విద్యార్థికి పరీక్షల పై నమ్మకం పోతుందని పరీక్షలు అంటే ఒక భయోత్పాత వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని ఉపాధ్యాయులకు కూడా ఇది విపరీత పని ఒత్తిడి గా ఫలితం లేని పనిగా మారిందని రాబోవు విద్యాసంవత్స రానికైనా అసెస్మెంట్ పుస్తకాలను పక్కన పెట్టాలని మూల్యాంకన విధానాన్ని సవరించేలా విద్యాశాఖకు సూచన చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం నేతలు ఎమ్మెల్సీని కోరారు. అలాగే ఆప్షనల్ హాలిడేల విషయంలో కూడా విద్యాశాఖ తీసుకున్న నిర్ణయం సరికాదని ప్రభుత్వ కార్యాలయాల మాదిరి కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు ఆప్షనల్ హాలిడేని పాఠశాల మొత్తానికి ప్రకటించాలని కోరారు. ఎస్టియు చేసిన ప్రతిపాదనలపై ఎమ్మెల్సీ స్పందిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి మరియు ముఖ్యమంత్రి దృష్టికి టెట్ విషయమై తీసుకెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు అలాగే రాష్ట్రోపాధ్యాయ సంఘం నేతలు చూపించిన సమ్మెటు వన్ ప్రశ్నాపత్రాలను లోపబోయిష్టమైన పద్ధతిలో రూపొందించిన ప్రశ్నాపత్ర విధానాన్ని ఆయన పరిశీలించారు దీనిపై విద్యాశాఖ డైరెక్టర్ కు మరి డైరెక్టర్ కు తగిన సూచనలు చేస్తామని మార్పుకు ప్రయత్నం చేస్తామని వారు హామీ ఇచ్చారు. అలాగే కడప జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి సుధాకర్ రెడ్డి, జి.శివారెడ్డి, దాదా పీర్ అంగడి నాగేంద్ర కె.వి భాస్కర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఏవి సుధాకర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఎస్ ధర్మారెడ్డి, జనార్ధన్ రెడ్డి, శ్యామ్, వై.బాస్కర్ రెడ్డి, కుళాయి బాబు, గోవిందు, రాజశేఖరరెడ్డి, మహబూబ్ బాష, ముని బాబు, ఆలీబాబు, బి.మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



ఎస్టీయూ నాయకుల సమస్యలు వింటున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

# వ్యర్థ రహిత జిల్లాగా తీర్చడమే లక్ష్యం


**కడప, నవంబర్ 14, ప్రభాతవార్త**



కడప జిల్లాను అన్ని ప్రామాణికల్లో వ్యర్థ రహిత జిల్లాగా తీర్చిదిద్దే క్రమంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేకమైన చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ సిరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్లో గ్రీన్ లీఫ్ రేటింగ్ జిల్లాస్థాయి కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రాంతాల్లో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహణలో ఉన్నటువంటి హోటల్స్, స్టే హోమ్స్ ధర్మసత్రాలలో ఉత్పన్నమయ్యే వ్యర్థ నీటిని.. వెస్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా.. పర్యావరణానికి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం, హాని లేకుండా నిర్వహిస్తున్నారా లేదా అన్న అంశంపై.. గ్రీన్ లీఫ్ రేటింగ్ ఇచ్చేందుకు జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు హోటల్లు, ధర్మసత్రాలు, స్టే హోమ్స్ తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా వేస్ట్ మేనేజ్మెంట్ లో మూడు ప్రధాన ప్రామాణికాలను పరిగణలోకి తీసుకొని స్వచ్ఛత రేటింగ్ ను ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకుగాను కమిటీ సభ్యులు తరచుగా ఆయన సంస్థల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ ఏడుకొండలు, జెడ్పి సీఈఓ ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యువకినిపై కత్తితో దాడి. పరిస్థితి విషమం

**రామసముద్రం నవంబర్ 14 ప్రభాతవార్త**



రామసముద్రం మండలం పెద్దకురపల్లె గ్రామంలో ఓ వ్యక్తి యువకునిపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుని కుటుంబసభ్యుల వివరాలమేరకు పెద్దకురప్పల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసులు కుమారుడు అశోక్ కుమార్ 28 కి ఇదే గ్రామానికి చెందిన హరి కి మధ్య కొంత కాలంగా తగాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి ఇద్దరి మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. తీవ్ర కోపోద్రిక్తుడైన హరి తన వద్ద తెచ్చుకున్న కత్తితో అశోక్ కుమార్ పై దాడి చేసి కడుపు పై కత్తితో పొడిచి తీవ్ర గాయం చేశాడు. గమనించిన అశోక్ కుమార్ కుటుంబ సభ్యులు వెంటనే 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుని తండ్రి శ్రీనివాసులు ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సై రమేష్ బాబు సంఘటన జరిగిన చోటును పరిశీలించి నిందితుని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చిన్న రంగాపురంలో యువకుడిపై కొడవళ్ళతో దాడి

**పులివెందుల నవంబర్ 14 ప్రభాత వార్త :**



పులివెందుల మున్సిపల్ పరిధిలోని చిన్నరంగాపురంలో గొర్ల వంశీకృష్ణ యాదవ్,(30 )పై శుక్రవారం రాత్రి అదే గ్రామానికి చెందిన గిరిజన కాలనీ వాసులు కొడవళ్ళతో దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. తీవ్ర గాయాలు అయిన వంశీకృష్ణను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి బంధువులు తరలించగా మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలిస్తుండగా పట్టణ శివరాలు అయిన బెస్త వారి పల్లి గ్రామం వద్దకు చేరుకోగానే మృతి చెందాడు. గ్రామంలోని కాలనీకి చెందిన మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడం వలన హత్య కారణమని గుసగుసలు వినిపిస్తున్నాయి. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దాడికి గల కారణాలను ఆరా తీశారు. వంశీ కృష్ణ మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని మార్చరీ గదికి తరలించారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# హైస్కూల్ ప్లస్ కళాశాలకు బోధకులు కరువు.

**పరీక్షలు సమీపిస్తున్నా మొదలుకాని పాఠ్యాంశాలు. అయోమయంలో విద్యార్థుల భవిత.**

**చిట్వేలి, నవంబర్ 14, ప్రభాతవార్త:**



విద్యార్థులు ఫుల్‌బోధకులు నిల్ అను నానుడి చిట్వేలి హైస్కూల్ ప్లస్ కళాశాలకు పూర్తిగా వర్తిస్తుంది. కారణం 2024 సంవత్సరం అనుమతులు లభించగా అప్పటి హెచ్ఎం పురుషోత్తం రెడ్డి చొరవతో 78 మంది విద్యార్థులు ఎంపీసీ, సీఈసీ గ్రూపుల్లో పూర్తిస్థాయిలో చేరారు. అధ్యాపకులను నియమించవలసిన అధికార యంత్రాంగం కళాశాల వైపు కన్నెత్తి చూడలేదు. రెండవ సంవత్సరానికి 34 మంది టీసీలు తీసుకుని ఇతర కళాశాలలో చేరారు. కాగా 2025 ఏడాదికగాను రెండు గ్రూపులలో మొదటి సంవత్సరంలో 13 మంది చేరడంతో మొత్తం ద్వితీయ సంవత్సరంతో కలుపుకొని 57 మంది మిగిలారు. పాఠ్యాంశాలు జరగక పోవడంతో కేవలం 18 మంది పిల్లలు మాత్రమే ఈ ఏడాది పరీక్ష ఫీజును చెల్లించినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. బయట కళాశాల చదువులకు వెళ్లాలంటే 30 కిలోమీటర్లు దూరం ఉండడంతో మిగిలిన వారు చదువుకు దూరమయ్యారు. వారి చదువులు మధ్యలోనే ఆగిపోయేందుకు ఇక్కడ చేరడమే కారణమని తల్లిదండ్రులు వాపోతున్నారు. గత నెల వరకు పాఠశాలలో అధ్యాపకుల కొరతతో నెట్టుకొచ్చిన ఉన్నత పాఠశాల కళాశాల విద్యార్థులకు న్యాయం చేయలేకపోయింది. కాగా ఎంపీసీ చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించవలసి ఉండగా ఈ కళాశాల విద్యార్థులు బోధకులు లేనందువల్ల వీటికి దూరంగా ఉన్నారు. మార్చి నెలలో పబ్లిక్ పరీక్షలు ఉండడంతో ఇక నాలుగు నెలల వ్యవధిలోనైనా పిల్లలకు న్యాయం చేయవలసి ఉంది. కళాశాలను పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు కావలసిన నూతన భవనం హై స్కూల్ ప్రాంగణంలోనే సిద్ధంగా ఉంది. ప్రతి మండలానికి ప్రభుత్వ కళాశాల అనుమతి లభించినప్పటికీ, కూటమి ప్రభుత్వంలోనైనా సిబ్బంది నియామకంతో పిల్లలకి న్యాయం జరుగుతుందని అనుకున్నప్పటికీ అతిగతి లేకుండా ఉండడంపై పిల్లల తల్లిదండ్రులతోపాటు మేధావులు సామాజిక కార్యకర్తలు మండల ప్రజలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. పిల్లల ఇబ్బందిని గుర్తించి ఈ సమస్యను జిల్లా కలెక్టర్ పరిష్కరించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. హై స్కూల్ బోధన సిబ్బందితో కళాశాల పిల్లలకు న్యాయం చేయలేకున్నామని ప్రధానోపాధ్యాయుడు దుర్గరాజు అన్నారు. ప్రధాన సబ్జెక్టులను బోధించేందుకు నిష్ణాతులను సంప్రదించాం. వారికి అయ్యే ఖర్చును భరించేందుకు మా వంతుగా కృషి చేస్తున్నాం. ఇంకా స్థానికంగా దాతలు ఎవరైనా చేయూత అందిస్తే పిల్లలకు కొంతవరకైనా న్యాయం చేయడానికి వీలవుతుంది. కళాశాల మంజూరు అయిందని సంతోషపడే సమయంలో సిబ్బంది నియామకం లేకపోవడం బాధాకరంగా ఉందని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు అన్నారు. అయితే సంవత్సరపు పరీక్షలు సమీపిస్తున్నా తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్టుల తప్ప, మిగతా సబ్జెక్టులను బోధించేవారు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు కోరుతున్నారు.

## అసత్య ఆరోపణలు చేస్తే పనిచేయలేదు

పీలేరు , నవంబర్ 14 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

నిజానిజాలు తెలుసుకోకుండా పెద్దిరెడ్డి కుటుంబంపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర చక్రధర్ అన్నారు. శుక్రవారం ఆయన పీలేరులో మాట్లాడుతూ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వాస్తవాలను కప్పిపుచ్చి పెద్దిరెడ్డి కుటుంబం ఆక్రమణలకు పాల్పడినట్లు నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోకుండా డ్రైవర్సన్ పాలిటిక్స్లో భాగంగానే పెద్దిరెడ్డి కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. పవన్ కల్యాణ్ సినిమాల్లో మాత్రమే గబ్బర్ సింగ్ అని రాజకీయాల్లో రబ్బర్ సింగ్ అన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు పి. ద్వారకనాథరెడ్డి, భువనేశ్వర్ రెడ్డి. లోకనాథం, కాలనీ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## భర్త ఇంటిముందు భార్య నిరసన

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త



తన భర్త తనకు కావాలంటూ భర్త ఇంటి ముందు భార్య బైఠాయించి నిరసన తెలియజేసిన సంఘటన కడప జిల్లా ప్రొద్దుటూరులో చోటుచేసుకుంది. ప్రొద్దుటూరుకు చెందిన మధుసూదన్ కు కడప జిల్లా బద్వేల్ కు చెందిన రమణికి పెద్దలు జూన్ 8 వ తారీకు వివాహం జరిపించారు. తాళి కట్టిన గంట వ్యవధిలోనే పెళ్లి కుమారుడు మధుసూదన్ విషద్రావనం త్రాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని వెంటనే మధుసూదన్ ను కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చికిత్స చేపించారని రమణి తెలిపింది. తన భర్త ఆత్మహత్యాయత్నం ఎందుకు చేసుకున్నాడో వారి కుటుంబ సభ్యులు తెలపలేదన్నారు. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ చేసుకుని తమ కుమార్తెను కాపురానికి తీసుకెళ్తామని ఆరు నెలలు గడుస్తున్నా ఇంతవరకు తమ కుమార్తెను కాపురానికి తీసుకువెళ్లలేదని రమణి తల్లిదండ్రులు తెలిపారు. నేడు ప్రొద్దుటూరులోని మధుసూదన్ ఇంటి వద్దకు రమణి, ఆమె తల్లిదండ్రులు వచ్చి తమ కుమార్తెను కాపురానికి ఎందుకు తీసుకెళ్లలేదని అడుగగా, మధుసూదన్ తల్లిదండ్రులు తలుపులు వేశారని, దీంతో తన భర్త తనకు కావాలంటూ, న్యాయం చేయాలంటూ రమణి, ఆమె కుటుంబ సభ్యులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు.

## విద్యుత్తు సమస్యలు తక్షణం పరిష్కరించాలి

పెండ్లిమర్రి, నవంబరు 14, ప్రభాతవార్త:

ఏపీఎస్పీడీసీఎల్ కడప సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎస్.రమణ శుక్రవారం పెండ్లిమర్రి మండలంలోని గంగనపల్లి గ్రామ సచివాలయంలో సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎదుర్కొంటున్న విద్యుత్తు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. విద్యుత్తు సంస్థ ప్రజలకు అందించే సేవలపై ఈ విధమైన సమావేశాలు క్షేత్రస్థాయిలో నిర్వహించి సంస్థపై ప్రజల విశ్వాసాన్ని బలపరుస్తామని తెలిపారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై సమస్యలను పరిష్కరించేందుకు ఏపీఎస్పీడీసీఎల్, ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీహరి, సేవ్యానాయక్, అసిస్టెంట్ ఇంజినీరు రవి, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమి పూజ

పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:



కాశినాయన మండలంలోని మిద్దెల గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో మైథిలి, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో రూ.38 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వారి పనుల కోసం ఇతర గ్రామంలో ఉన్న సచివాలయానికి వెళ్లకుండా వారి గ్రామంలోనే సమస్యలు పరిష్కరించుకునేందుకు నూతన సచివాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. పనులు వేగవంతంగా చేసి అతి త్వరలో గ్రామ సచివాలయ సేవలు ప్రజలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ పుల్లయ్య, ఉపాధి హామీ ఎపిఒ జయరాములు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేంద్ర రెడ్డి, కాంట్రాక్టర్ బాల గురువిరెడ్డి, సర్పంచ్ చిన్న ఖాజావలి, టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, పోలిరెడ్డి, పీరావలీ, కొండారెడ్డి, రోషి రెడ్డి ,వెంకటరామిరెడ్డి, రామనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

బద్వేలు, నవంబర్ 14, ప్రభాతవార్త

స్థానిక తెలుగు గంగ కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ స్కూల్ నందు జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు ఎంతో అందంగా ముస్తాబయ్యారు. నెహ్రూ వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. పాఠశాల ఎ జి యం శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ జీవితం లో బాల్యం అనేది చాలా విలువైనది అని గొప్ప గొప్ప వాళ్ళందరూ విద్యార్థి దశ లోనే లక్ష్యాలను ఏర్పరచుకొని సాధించారని వారి అడుగుజాడల్లో నడవాలని తెలియచేశారు. విద్యార్థిని విద్యార్థులు జానపద పాటలకు నృత్యాలు చేయడం అందరిని ఆకట్టుకుంది. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పెట్టిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి పాఠశాల ఏజీయం ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల చేత మెడల్స్, సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీయం శ్రీనివాసులు, ఈ క్విజ్ కోఆర్డినేటర్ స్వాతి, అకాడమిక్ డీన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్ రఘురామిరెడ్డి, రాజేశ్వరి, భారతి, ఏ ఓ శ్రీనివాసులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహాసభను విజయవంతం చేయండి


నిమ్మనపల్లె, నవంబర్ 14 ప్రభాతవార్త :

మాలమహానాడు రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని మాలమహానాడు జిల్లా జాయింట్ సెక్రటరీ వీరనాల మాణిక్యం తెలిపారు. ఆయన పోస్టర్లను మండలంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న మదనపల్లె సిఎస్ఐ కమ్యూనిటి హాలులో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

## ఉపాధిహామీ బకాయిలు విడుదల చేయాలి

మదనపల్లె, నవంబర్ 14 ప్రభాతవార్త :

ఉపాధి హామీ పథకంలో కార్మికులకు ఇవ్వాల్సిన వేతన బిల్లులబకాయిలను తక్షణం విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మదనపల్లె రూరల్ మండలంలోని బొమ్మనచెర్వు, మాలేపాడు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కార్మికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివారాలుగా ఉపాధి కార్మికులు పనిచేస్తున్నా ఇంతవరకు ఒక్కరోజు వేతన బిల్లు కూడా ప్రభుత్వం చెల్లించలేదన్నారు. దీంతో ఉపాధి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉపాధిహామీ చట్టాన్ని ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం చూడడం దుర్మార్గం అన్నారు. పనిదినాలను 200రోజులకు పెంచాలని రోజువారి కూలి రూ.600లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు శివ, నాగరాజు, రాజు, పార్వతి, వెంకటనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి పనులను పరిశీలిస్తున్న దృశ్యం

## రాష్ట్ర సభను విజయవంతం చేయండి

రామసముద్రం నవంబర్ 14 ప్రభాతవార్త

ఆదివారం 16న జరిగే మదన పల్లెలో జరిగే మాల మహానాడు రాష్ట్ర సభను జయప్రదం చేయాలని రామసముద్రం మాల మహానాడు అధ్యక్షులు టి కృష్ణప్ప ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక చెక్పోస్ట్ కూడలిలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు శివశంకర్, మాల మహానాడు సీనియర్ నాయకులు కొమ్ము నారాయణస్వామి నీరు గట్టు కృష్ణప్ప,సమతా సైనిక్ మండల అధ్యక్షులు నీరు గట్టు జయరాజ్,సమతా సైనిక్ మండల వైస్ ప్రెసిడెంట్ బాలాజీ, వైస్సార్సీపీ ఎస్ సి సెల్ మండల్ ప్రెసిడెంట్ నీ రుగట్టు శివ, యువ నాయకులు కే ఎం రాజశేఖర్, దొడ్డిపల్లి వెంకటరమణ, మణి మాలమహానాడు మండల యువ నాయకులు బీకే, నరసింహులు, మాలమహా నాడు పలమనేరు డివిజన్ ప్రెసిడెంట్ మాణిక్యాల శేషాద్రి,ప్రశాంత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రిస్తే వ్యాధులు దూరం

లక్కిరెడ్డిపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త



ఈ శీతాకాలంలో దోమలను నియంత్రిస్తే రోగాల దూరం అవుతాయని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జయరామయ్య పేర్కొన్నారు. శుక్రవారం కుర్నూతల గ్రామంలో పర్యటించి ఫ్రైడే డ్రైడేలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే మలేరియా ఫైలేరియా డెంగీ చికెన్ గున్య మెదడు వాపు వంటి జ్వరాలు ప్రబులుతున్నాయని దోమలను నివారించాలన్నారు. జ్వరాలు వచ్చిన వెంటనే రక్త పరీక్షలు తప్పక చేయించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి నిల్వ ఉన్న నీటిని శుభ్రం చేసి తొట్లలో ఊతలు పెట్టుకోవాలన్నారు కిటికీలకు మెస్ కొట్టించాలని ఆ వార్తలు ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ దేవదానం హెల్త్ అసిస్టెంట్లు రాజేంద్రప్రసాద్ నాగవేణి రామ తులసి పాల్గొన్నారు.

## జోరుగా కోటి సంతకాల సేకరణ

తంబళ్లపల్లె నవంబర్ 14 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లి మండలంలోని గిరిజన తండాలలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, ఎంపీపీ శ్యామలా కోటిరెడ్డి ఆధ్వర్యంలో కోటకొండ ఎగువ సుగాలి తండా, దిగువ తాండ, నాయనవారిపల్లె, ఏటిగడ్డ పల్లి, కోటకొండ కస్పా, కృష్ణాపురం గ్రామాలలో నేటి కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహనతో పాటు కోటి సంతకాల సేకరణ ముమ్మరంగా చేపట్టారు. అదేవిధంగా గత వైకాపా పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శంకర్ నాయక్, తాళ్ల చంద్రశేఖర్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ నరేందర్ రెడ్డి,వాటర్షెడ్ చైర్మన్ మల్లికార్జున, ఎంపీటీసీ పద్మనాభ రెడ్డి, సీనియర్ నాయకుడు మల్లికార్జున, శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిజిస్టర్ కార్యాలయం తనిఖీ


ముద్దనూరు,నవంబర్ 14, ప్రభాతవార్త :



స్థానిక రిజిస్టర్ కార్యాలయాన్ని కడప రేంజ్ రెవిన్యూ డిఐజి రామలక్ష్మి పట్నాయక్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. కార్యాలయంలో పలు రకాల రికార్డులను తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టార్ వెంకటరత్నమ్మ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటలైజేషన్లోనే పన్నులు వసూళ్ళు

మదనపల్లె, నవంబర్ 14 ప్రభాతవార్త :



గ్రామాల్లో ఆస్థిపన్నులకు సంబంధించి గ్రామ కార్యదర్శులు ఇకనుంచి డిజిటలైజేషన్ విధానంలోనే పన్నులు వసూళ్ళు చేయడం జరుగుతుందని ఎంపిడిఓ తాజ్మస్రూర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో మ్యాన్వెల్ పద్దతిలో ఇంటిపన్ను వసూలుచేసి ఇంటి యజమానులకు రశీదులు ఇచ్చేవారన్నారు. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇకనుంచి డిజిటలైజేషన్ విధానంలో ఆస్తిపన్నులు వసూలు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల ద్వారా ఇంటింటా చెత్తసేకరణలో కూడా సెక్రటరీలు చొరవ చూపేలా సూచనలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పతకాలు అర్హులకు అందేందుకు సర్వేచేయడం కూడా జరుగుతుందన్నారు. సుమిత్ర సర్వే ఈనెలాఖరులోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రూరల్ మండలంలో ఉన్న అనధికార లేవుట్లను గుర్తించి అర్బన్ డెవలప్మెంటు అధికారులకు నివేధికలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యదర్శులు గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు


ఎర్రగుంట్ల,నవంబర్14,ప్రభాతవార్త:



జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఘనంగా నివాళులు బాలల దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలయసి ఘనంగా నిలవాలనిపించారు అందులో భాగంగా తిప్పలూరు గ్రామంలో ఉన్న సాయి చరణ్ హై స్కూల్ నందు కరస్పాండెంట్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా ఆటల పోటీలు క్విజ్ పోటీలు డ్రాయింగ్ పోటీలలో విజేతైన సుమారు 300 మంది విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా చాచా జవహర లాల్ నెహ్రూ యొక్క జీవిత చరిత్రను వివరించారు, ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి విజయంతో రాజంపేటలో సంబరాలు

రాజంపేట, నవంబర్14 ప్రభాతవార్త



బీహార్లో మహా ఘట్ బంధన్ ఆచరణ సాధ్యంకానీ అమలు చేయడానికి వీలులేని అనేక అబద్ధపు హామీలతో గద్దెనెక్కాలని శతవిధాల ప్రయత్నించిన కాంగ్రెస్ యొక్క కుటిలత్వాన్ని బీహార్ ప్రజలు పతాపంచలు చేసి దేశ శ్రేయస్సు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంతోనే సాధ్యమని మరొక్కమారు బీహార్ ప్రజలు ఎన్డీఏ కూటమికి విజయాన్ని కట్టబెట్టారని బిజెపి నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ యాదవ్, సుబ్బారాయుడు,జిల్లా కార్యదర్శి సమ్మెట నరేంద్ర రాజు, పట్టణ అ ధ్యక్షులు రమణ,రూరల్ మండల అధ్యక్షులు ప్రసాద్ రెడ్డీ, మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణయ్య, పట్టణ ఉపాధ్యక్షులు నాగేశ్వరావు, మాజీ జిల్లా కార్యదర్శి ధీరజ్ కుమార్, సీనియర్ నాయకులు సురేష్ రాజు, చిన్న రెడ్డయ్య, పట్టణ కౌన్సిలర్ రాఘవేంద్ర రాజు, శివమణి రెడ్డి, మల్లికార్జున రాజు, నాగేష్, పెనగలూర్ మండల అధ్యక్షులు రెడ్డి కృష్ణ రాయల్, రమణ,గిరేష్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఫేస్ వాష్ అండ్ గో

కడప క్రైం, నవంబరు 14, ప్రభాతవార్త:

రహదారులపై ప్రమాదాలు జరగకుండా ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం చేపట్టారు. జిల్లాలోని రహదారులపై బ్లాక్ స్పాట్స్ గుర్తించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు అర్ధరాత్రి దాటాక లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లు, తదితర వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపుతున్నారు.

## త్వరలో బంగారు రుణాలు : చైర్మెన్ జయరామిరెడ్డి

కురబలకోట, నవంబర్ 14 ప్రభాతవార్త :

కురబలకోట సింగిల్విండో ద్వారా (పిఏసిఎస్) బంగారు రుణాలు ఇవ్వనున్నట్లు చైర్మెన్ వై.జయరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన డైరెక్టర్ చామంచి రెడ్డప్పతో కలసి విండో అభివృద్ధికి, రైతుల అభ్యున్నతికి తీసుకోవాల్సిన అంశాల గురించి వివరించారు. రబీసీజన్లో ఎకరాకు లక్షరుపాయలు చొప్పున రుణం ఇవ్వనున్నట్లు తెలిపారు. స్వల్పకాలిక రుణాలు రూ.1నుంచి 2లక్షల వంకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇతర రుణాలు రూ.5లక్షల వరకు మంజూరు చేస్తామని తెలిపారు. వ్యవసాయ భూమి మార్కెట్ విలువను బట్టి రుణాలు ఇస్తామని తెలిపారు.

## పశువైద్యశాలను ఆకస్మిక తనిఖీ

ముద్దనూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని వైద్యశాలను జిల్లా వెటర్నరీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. పలు రికార్డులను తనిఖీ నిర్వహించి, సిబ్బంది పాడి రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. మండల పాడి రైతులకు పశు వైద్య సిబ్బంది పశువులలో వచ్చు వ్యాధులపై అవగాహన కల్పించి, ముందస్తు చర్యలు చేపట్టి పశువులలో వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పశు వైద్య కార్యాలయ పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది శివ, తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘకాలం పదవి సంతృప్తినిచ్చింది

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 14 ప్రభాత వార్త



ఎన్జీవో హోంలో తన ప్రస్థానంలో సహకరించిన వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని రాష్ట్ర ఆప్తాల్మిక్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ప్రొద్దుటూరు అధ్యక్షులు కేజే రఘురామిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ విషయమై ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు దాదాపు 15 సంవత్సరాలు ఎన్జీవో హోం లో రేనోవేషన్ ద్వారా చాలా కార్యక్రమాలు చేశానని, సర్వీస్ విషయంలో ఎంతో మంది ఉద్యోగులకి నిస్వార్ధంగా పనిచేసే ఉద్యోగుల దగ్గర మంచి పేరు సంపాదించుకున్నానని తెలిపారు. నవంబర్ 4వ తారీఖుకి ప్రొద్దుటూరు సంఘం కాల పరిమితి పూర్తయినందున తన కుటుంబ సభ్యుల సలహా మేరకు ఈసారి తాను అధ్యక్ష బరి నుండి విరమించుకొని కొత్త పానెల్ కి సపోర్ట్ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ అయ్యే లోపల కనీసం రెండు ప్రమోషన్స్ అయినా ఉండాలని చాలా సార్లు మాట్లాడడం జరిగిందని, కానీ గత 35 సంవత్సరముల నుండి ఆప్తాల్మిక్ ఆఫీసర్స్గా పనిచేస్తూ సింగల్ క్యాడర్ తోటే ఇప్పటికే చాలామంది రిటైర్ కూడా అయిపోయారని, ప్రమోషన్స్ కోసం గత పది సంవత్సరాల నుండి ఎంతగా ప్రయత్నం చేసినా ఫలించడం లేదని తెలిపారు. కావున ప్రస్తుత ముఖ్యమంత్రి దయచేసి తమ కేడర్ను గుర్తించి ఒక ప్రమోషన్ ఛానల్ అయినా కల్పించాలని కోరారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

కలికిరి, నవంబరు 14, ప్రభాతవార్త:



మండలంలోని గుట్టపాలెం పంచాయతీ హస్విరెడ్డి గారిపల్లి గ్రామంలో శుక్రవారం కలికిరి మండలం వైసీపీ ప్రధాన కార్యదర్శి గుట్టపాలెం పంచాయతీ వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కంభం ద్వారకనాథ్రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేసి పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తున్నారని దానిని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టాలని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ద్వారకనాథ్రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని సంతకాల సేకరణ చేశారు. దీంతో గుట్టపాలెంలో కోటి సంతకాల సేకరణ ఊపందుకుంది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శ్రావణ్కుమార్, సుధాకర్రెడ్డి, మధుసూదన్రెడ్డి, శ్రీరామ్రెడ్డి, చంద్ర, భాస్కర్రెడ్డి, గోపాల్, బాలకృష్ణ, టైలర్ బాషా, ఓబయ్య, రమేష్, శేఖర్, నాగభూషణ్, పద్మనాభం, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు నోచుకోని నూరు క్వాటర్స్

కలికిరి, నవంబరు 14, ప్రభాతవార్త:

కలికిరి మేజర్ పంచాయతీలో ఉన్న నూరు క్వాటర్స్లో సీసీ రోడ్లు ఏర్పాటు చేయకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా తమ క్వాటర్స్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో లక్షలాది రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లు నిర్మాణ పనులు చేపడుతున్నా తమ క్వాటర్స్లో పనులు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి తమ క్వాటర్స్లో సీసీ రోడ్డు పనులుచేపట్టాలని వారు కోరుతున్నారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్కు పీహెచ్డీ పట్టా

కలికిరి, నవంబరు 14, ప్రభాతవార్త:



కలికిరి జేఎన్టీయూ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్, మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్గా విధులు నిర్వహిస్తున్న డా.రాజేంద్రప్రసాద్కు కర్నూలు రాయలసీమ విశ్వవిద్యాలయం నందు 4వ కాన్వికేషన్లో పీహెచ్డీ పట్టా ఇవ్వడం జరిగింది. రాజేంద్రప్రసాద్ జేఎన్టీయూలో మ్యాథమేటిక్స్ డిపార్ట్మెంట్లో గత 12 సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు. అతని తల్లి సిద్దమ్మ, తండ్రి చంద్రయ్యల 3వ సంతానం. పీలేరు మండలం కమటంవారిపల్లెకు చెందిన రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పీహెచ్డీ రావడం పట్ల తన తల్లిదండ్రులకు, మరియు గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విధంగా విశ్వవిద్యాలయంలో పట్టా తీసుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు.

## బీహార్ ఎన్డిఏ గెలుపుపై సంబరాలు

సుండుపల్లె, నవంబర్ 14, ప్రభాతవార్త :



బీహార్ ఎన్నికలలో కూటమి భారి మెజారిటీతో బీహార్ ప్రజలు పట్టం కట్టడం, ప్రజలు జంగల్ రాజ్ మహాగట్బంధన్ను తరిమి కొట్టిన బీహార్ ప్రజలు మరొక్కసారి ఎన్డిఏ కూటమికు బారీ మెజారిటీతో బీహార్ ప్రజలు పట్టం కట్టారని, కూటమి లో బీహార్ అభివృద్ధి వైపు వెల్తుంది, ప్రజలకు మోడీ నాయకత్వం పై బిహార్ ప్రజలకు నమ్మకం కలిగిందని రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామజగదీష్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక విషయాల్లో భారత్ అగ్రగామిగా ఉంది అందుకే ప్రజలు ఎన్డీయేకు పట్టం కడుతున్నారు. పూర్తి విస్వాసం బీహార్ ప్రజలు చూపించడం హర్షనీయం. భారతదేశంలో మన ప్రధానమంత్రి మోడీగారి ఆద్వర్యంలో దినదినాభివృద్ధి గా, ప్రపంచంలో నే అగ్రస్థానంలోకి వెల్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం కు, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచరాయుడు, నాగరాజ, మండల ఉపాధ్యక్షులు సుధాకర్ మునయ్య, సీనయ్యసెట్టి, పెంచలయ్య, సీనియర్ నాయకులు సుబ్బరాజు, గోపాలరాజు, సత్యంనాయుడు, సుబ్బరామరాజు, రెడ్డి రాజాచారి. తదితరులు పాల్గొన్నారు. మండల ప్రధాన కార్యదర్శులు హానుమాన్ నాయక్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు శివశంకర్ కార్యదర్శులు, క్రిష్ణానాయక్ పాల్గొన్నారు.

## తల్లీబిడ్డల అదృశ్యం కేసు నమోదు

పీలేరు నవంబర్ 14 ప్రభాతవార్త;

తల్లీబిడ్డల అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు సీఐ యుగంధర్ శుక్రవారం తెలిపారు. సీఐ కథనం మేరకు మోడల్ కాలనీకి చెందిన వెంకటరమణారెడ్డి భార్య ఎద్దుల కవిత (27)కు కుమార్తె హేమలత (10), సి. జశ్వంత్ రెడ్డి (7) ఇద్దరు సంతానం. గురువారం తమ ఇంటిలో జరిగిన చిన్నపాటి గొడవతో మనస్థాపం చెందిన కవిత కువైట్లోని తన అక్కకు ఫోన్ చేసి తన బిడ్డలతో కలసి చనిపోతున్నామంటూ ఫోన్ చేసి ఆ తర్వాత సెల్ స్విచ్ఎఫ్ చేసింది. అప్పటి నుంచి వారి ఆచూకి కోసం వెంకటరమణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## గిరిజన రైతుల సంక్షేమ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

పులివెందుల ,నవంబర్ 14 , ప్రభాత వార్త :



గిరిజన రైతుల సంక్షేమ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అని పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలోని శుభం కన్వెన్షన్ హాలులో శుక్రవారం పులివెందుల వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలు పులివెందుల ,చక్రాయపేట, వేంపల్లి ,వేముల, లింగాల మండలాలకు సంబంధించిన గిరిజన గ్రామాల రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమము నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ కేంద్రంలోని టెక్నికల్ వ్యవసాయ అధికారి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన జాతి ముద్దుబిడ్డ అయినా మరియు స్వతంత్ర సమరయోధుడు అయినటువంటి బిర్సా ముండా వారి పేరు మీదుగా కేంద్ర ప్రభుత్వం జాతీయ గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధి పథకాన్ని రూపొందించి గిరిజన ప్రాంతంలోని గ్రామాలలో మౌలిక సదుపాయాలు విద్య, వైద్యం, వ్యవసాయం సమగ్రంగా అభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం 2024 అక్టోబర్ 2వ తేదీన ఈ పథకానికి రూపకల్పన చేశారు ఇందులో భాగంగా గిరిజన ప్రాంత ప్రజలను, రైతులను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా ఆయా గ్రామాలలో అన్ని రకాల మౌలిక వసతులు విద్యా ,వైద్యము, వ్యవసాయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ పథకానికి రూపకల్పన చేశారని ఆయన గిరిజన రైతు ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు శివశంకర్ రెడ్డి, చెన్నారెడ్డి, రమేషు, ఓబులేసు, చంద్రశేఖర్ రెడ్డి మరియు టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి మరియు రైతు సేవ కేంద్రాల సిబ్బంది గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్య ప్రైవేటీకరణ పై ఉద్యమం ఉదృతం

బద్వేల్ అర్బన్, నవంబర్ 14 , ప్రభాత వార్త



కుటుంబం వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయడాన్ని ఆశిస్తూ వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం ప్రజలందరికీ తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం బద్వేల్ మున్సిపాలిటి 3 వార్డు సోత్రీయ రామాపురం గ్రామం పరిధిలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వము కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ లో భాగంగా ,ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ,ఎమ్మెల్యే డాక్టర్ సుధ, గౌ,మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డిల సూచనల మేరకు కార్యక్రమం నిర్వహించినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. వైఎస్ఆర్సీపీ పార్టీ సీనియర్ నాయకులు రమణరెడ్డి, గోపవరం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు నాగలకుంట్ల కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ ప్రజల కష్టార్జిత ప న్నులతో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు రాష్ట్ర యువతకు ఆశాకిర ణాలు. అవి ఇప్పుడు స్వప్రయోజనాల కోసం కొందరి చేతుల్లోకి వెళ్లిపోవడం రాష్ట్రానికి అవశకునం, చంద్రబాబు ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసం హరించుకోకపోతే వైయస్ఆర్ సీపీ నేతృత్వంలో ప్రజా ఉద్యమం మరింత ఉదృతం చేసి జిల్లా, ప్రతి పట్టణం, ప్రతి విద్యార్థి ఈ ఉద్యమంలో భాగమవు తారని గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుర్రం పాటి తిరుపాల్రెడ్డి, కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, గొత్తల రమణయ్య, హనుమంతు వెంకటసుబ్బయ్య, గుర్రం పాటి కృష్ణారెడ్డి, గుర్రంపాటి పోలిరెడ్డి, మాల్యాద్రి నరసింహా నాగలకుంట్ల వివేకరెడ్డి, నాగలకుంట్ల రామచంద్ర రెడ్డి, పల్లెం సుబ్బారెడ్డి, బెల్లం సుబ్బారెడ్డి,బోవిళ్ల బాలు, బెల్లం సుబ్బారెడ్డి, పెంచల్ రెడ్డి మామిడి ఎల్లారెడ్డి, సుక్క కొండయ్య, ఒలిగొర్ల నరసింహ, బాల, చెన్నయ్య, శ్రీకాంత్, కేశవ, బాల చెన్నయ్య, చిన్న, పుల్లయ్య, బాల, సంజీవయ్య, చిన్న రాయుడు, బండి ఓబయ్య, ప్రజలు పాల్గొన్నారు.

## చైతన్య హైస్కూల్లో చిల్డ్రన్స్ డే వేడుకలు..

వేంపల్లె: నవంబర్ 14 (ప్రభాత వార్త):



స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్లో బాలల దినోత్సవం వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు ప్రసంగాలు, నృత్యాలు, స్కిట్స్, ఫ్యాన్సీ డ్రస్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభను ఆకట్టుకునే విధంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ చక్రపాణి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చాచా నెహ్రూ చిన్నారుల పట్ల చూపిన ప్రేమను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి పిల్లలే రేపటి దేశ ప్రగతికి పట్టుకొమ్మలు

వేంపల్లి: నవంబర్ 14 (ప్రభాత వార్త):



నేటి పిల్లలే రేపటి దేశ ప్రగతికి పట్టుకొమ్మలని, భవిష్యత్తు భారతాన్ని నిర్మించేది వారేనని ఉషా కిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి అన్నారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ 136 వ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

వేంపల్లె:నవంబర్:14:(ప్రభాత వార్త)



బాలల దినోత్సవం సందర్భంగా వేంపల్లె పట్టణంలోని గండి రోడ్డు నందు గల నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే పాఠశాల ప్రాంగణం పిల్లల నవ్వులతో, రంగులతో, ఉత్సాహంతో కళకళలాడింది. విద్యార్థులు తమకు నచ్చిన కార్టూన్ క్యారెక్టర్లు, జాతీయ నాయకుల వేషధారణలు, సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల వాతావరణాన్ని పండుగలా మార్చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తులసి రెడ్డి, ఎంఈవో వెంకట రామిరెడ్డి లు హాజరై విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అధ్యాపకులు పుస్తకాల బోధనకే పరిమితం కాకుండా పిల్లల వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలు నేర్పించడంలో ముందుండాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై దృష్టి పెట్టడంతో పాటు వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలు, కలలు అర్థం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానికి నివాళి

వేంపల్లె నవంబర్ 14 (ప్రభాత వార్త)



చిల్డ్రన్స్ డే మరియు మాజీ భారత ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా వేంపల్లె పట్టణంలోని ఉర్దూ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్స్,చిన్నారులతో కలిసి నెహ్రూ చాచా చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతికి నివాళులు అర్పించారు. అనంతరం చిన్నారులకు చాక్లెట్లు తినిపించి చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆ పాఠశాల పి ఎస్ హెచ్ ఎం అమ్మన్ని, ఉపాధ్యాయురాళ్లు వనిపెంట షకీలా ఫరీదా గౌసియా, ఆమ్ఆద్మీపార్టీ మండల సభ్యులు గౌస్, అహమద్, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు

**చిన్నమండెం నవంబర్ 14 ప్రభాతవార్త:**



మండలశాఖ గ్రంధాలయంలో శుక్రవారం గ్రంథ పాలకులు రెడ్డి శేఖర 58 వ గ్రంధాలయ వారోత్సవాలను ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభ వేడుకకు ఉర్దూ స్కూల్ విద్యార్థులు టీచర్ సయ్యద్ అలీ అహ్మద్ విచ్చేశారు. గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా చిల్డ్రన్స్ డే సందర్భంగా మన మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్లాల్‌నెహ్రూని స్మరించుకోవడం పూలమాలతో జరిగింది. విద్యార్థులకు చాచా నెహ్రూ గురించి సయ్యద్ అలీ అహ్మద్ టీచర్ వివరించారు. గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా రేపు పుస్తక ప్రదర్శన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## మధుమేహ నిరోధక దినోత్సవం

**తొండూరు నవంబర్ 14 ప్రభాతవార్త :**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆరిఫుల్లా ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ నిరోధక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది, ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ షుగర్ వ్యాధి రావడానికి వంశపారంపర్యం, వత్తిడి, జీవన శైలిలో మార్పులు, మానసిక సమస్యలు, శారీరక శ్రమ లేకపోవడం, అధిక బరువు కలిగియుండుట వలన సంభవిస్తుందని, కావున 30 సం.లు దాటిన ప్రతి ఒక్కరు ఇంటింటికి ఆరోగ్య సిబ్బంది వచ్చి చేయు రక్త పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని తద్వారా వ్యాధిని త్వరగా గుర్తించి, చికిత్స త్వరగా ప్రారంభించవచుననని, తద్వారా అవయవాల నష్టం నివారించవచ్చు తెలిపారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి కార్యాలయ సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,స్వయం సేవ సంఘ కార్యాలయ సిబ్బంది కిషుగర్, బి. పి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య, ఆరోగ్య కార్యకర్తలు నాగేశ్వరీ, మంజుల, అశ్వినీ ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

**చిన్నమండెం నవంబర్ 14 ప్రభాతవార్త:**



మండలంలోని అన్ని పాఠశాలలో శుక్రవారం చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యక్షులు విద్యార్థులకు చిల్డ్రన్స్ డే విశిష్టతను వివరించారు. చిన్నమండెం మండల కేంద్రానికి చెందిన ఏ అక్రమ్ ఖాన్ స్కూల్ ఉర్దూ స్కూల్ మరియు ఉర్దూ బాలుర స్కూల్ లో ఫ్రూట్స్ స్వీట్స్ మరియు బిస్కెట్స్, చాక్లెట్లు స్టూడెంట్స్‌కు పంచడం జరిగింది.

## బేటి బచావో బేటి పడావోపై అవగాహన

**తొండూరు నవంబర్ 14 ప్రభాతవార్త :**



బాల్యవివాహాలపై అవగాహనా బాల్య వివాహాల నివారణ అవగాహనా ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని సైకాలజిస్ట్ సునీత, పులివెందుల ప్రాజెక్ట్ సీడీపీఓ శోభారాణి తెలిపారు. మండలం పరిధిలోని సంతకొవ్వూరు గ్రామంలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వ ర్యంలో భేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంను జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమలత, స్కూల్ ఉపాధ్యాయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్టాఫ్, ఏఎన్ఎంలు ఎడబ్ల్యూడబ్ల్యూఎస్‌పి డబ్ల్యూహెచ్ఎస్, ఆర్బిఐ విడ్స్ కౌన్సిలర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో విద్యార్థులకు నష్టం

**కడప కార్పొరేషన్ నవంబర్ 14 ప్రభాతవార్త:**



జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారని, అందులో ఐదు వైద్య కళాశాలలును ప్రారంభించారని కడప నగర వైఎస్ఆర్సిపి కార్యదర్శి ఏ.అర్జున్ రావు గుర్తు చేశారు. శుక్రవారం కడపలో ఆయన మాట్లాడుతూ టిడిపి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటు పరం చేస్తుందని విమర్శించారు. దీన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి కోటి సంతకాల కార్యక్రమం మరియు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టమన్నారు. మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం నిర్ణయానికి స్వస్తి పలకాలన్నారు. లేనియెడల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులు, యువత, వైయస్ఆర్ సీపీ నాయకులు, మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు.

## గ్రామదేవత స్థలాలను కాపాడాలని వినతి

**సిద్దవటం నవంబర్ 14 ప్రభాతవార్త**



మండలంలోని మాధవరం 1 పంచాయతీ ఎస్.కే.ఆర్ నగర్ గ్రామ శివారులో ఉన్న సర్వేనెంబర్ 1069/2 ఉన్న ప్రభుత్వ స్థలంలో గత 30 ఏళ్లుగా గ్రామ దేవతకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఈ స్థలాలు అన్యాక్రాంతానికి గురికాకుండా చర్యలు తీసుకోవాలని శుక్రవారం రాజంపేట టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఇలాంటి కబ్జాలు పునరావృతం కాకుండా తమ స్థలాలను గ్రామదేవతలకు కేటాయించేలా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని చమర్తిని కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి పార్లమెంట్ కార్యదర్శి అండ్లూరి నాగముని రెడ్డి,అవ్వారు రాజారాం పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఉక్కడాల శివ,జింకా శ్రీనివాసులు,జొన్నాదుల శ్రీనివాసులు,మాడా రామకృష్ణ, చేపూరి నరసింహులు,బిట్టా రాజేంద్ర పాల్గొన్నారు.

## విద్యుత్ శక్తి పొదుపు ఎంతో అవసరం

**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 14 ప్రభాత వార్త**

ప్రతి ఒక్కరూ విద్యుత్ శక్తి పొదుపు చేయడం ఎంతో అవసరమని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు నేషనల్ సర్వీస్ స్కీమ్ లో భాగంగా ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం చౌటుప్పల్ లో విద్యుత్ పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శక్తి సంరక్షణ పొదుపు మానవాళికి ఎంతో అవసరం ఉన్నారు ట్యూబ్లైట్లు ఫ్యాన్ బల్బు అవసరం మేరకే వాడుకోవాలని అవసరం లేనప్పుడు స్విచ్ ఆఫ్ చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు సోలార్ ప్యానల్స్ బిగించుకోవడం ద్వారా విద్యుత్తు పొదుపుతో పాటు బిల్లు కూడా తగ్గుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరాల రమేష్ ఉపాధ్యాయులు నరేష్ నాగయ్య ఎన్ హెచ్ ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

## మై స్కూల్ మై ఫ్రెండ్ కార్యక్రమం

**పెనగలూరు నవంబర్ 14 ప్రభాతవార్త**



మండలంలో ఉన్నటువంటి నాయుడువారిపల్లెలో నేడుమై స్కూల్,మై ఫ్రెండ్,లో భాగముగా ఈ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాయుడు వారిపల్లెను సందర్శించడమైనది. చిల్డ్రన్స్ డే సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేయడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగినది. వారితో విద్యా విషయాలకు సంబంధించి చర్చించడం అయినది. రేపటి నుంచి జరిగే పరీక్షలకు సిద్ధం కావాలని మంచి మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థులకు చెప్పడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల వితరణ

**పెనగలూరు నవంబర్ 14 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో ఉన్నటువంటి జెడ్ పి పి హై స్కూల్‌లో నేడు చిల్డ్రన్స్‌డే కార్యక్రమంలో భాగంగా గతంలో చదివినటువంటి 2009-2010 వ పూర్వ విద్యార్థులు భోజన శాలలో బల్లలు బండలు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈఓ గిరి వరదయ్య చేతుల మీదుగా ప్రారంభించగా ఈ కార్యక్రమానికి హై స్కూల్ హెడ్ మాస్టర్ మహేష్ ఉపాధ్యాయులు, హాజరయ్యారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ముద్దనూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:**





మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు ఇతర పాఠశాలలో అంతర్జాతీయ బాలల దినోత్సవం వేడుకలలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ దస్తగిరి, మండల విద్యాశాఖ అధికారులు అన్నయ్య, నాగేశ్వర నాయక్, తదితరులు పాల్గొని విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించి పీజియన్ ఫైనాన్స్ సంస్థ వారు పిల్లలకు కావలసిన పెన్సిల్లు బ్యాగులు నోటు పుస్తకాలు విద్యాసామాగ్రిని వితరణ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబశివారెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ఘనంగా బాలల దినోత్సవం

**తంబళ్లపల్లె నవంబర్ 14 ప్రభాతవార్త ః**




తంబళ్లపల్లె శాఖా గ్రంధాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం గ్రంథాలయ అధికారి జిలాని భాష ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్కూల్ హెడ్మాస్టర్ రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 14 మన దేశ దివంగత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన దేశ స్వాతంత్రానికి చేసిన పోరాటం, నవభారతని ర్మాణంలో ఆయన పాత్ర, దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజంపేట ఏన్జిజివో ఎన్నిక ఏకగ్రీవం

### అధ్యక్ష, కార్యదర్శులుగా వరదయ్య, కుమారస్వామి

**రాజంపేట, నవంబర్14 ప్రభాతవార్త**



నూతనంగా ఎన్నికైన రాజంపేట ఎన్జీవో కార్యవర్గం

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాజంపేట ఎన్జీవో నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా జరిగింది. కడప జిల్లా ఛైర్మెన్ యం వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజంపేట ఎన్నికలు అధికారిగా నాగేశ్వర్, సహాయ ఎన్నికల అధికారిగా నరసింహులు, పరిశీలకులుగా వాసన్‌ను నియమించారు. ఎన్నికల అధికారి నాగేశ్వర్ మాట్లాడుతూ రాజంపేట ఏపీయన్‌జిజివో అసోసియేషన్‌కు 12పోస్టులకు గాను ఒక్కొక్క నామినేషన్ మత్రమే దాఖలు అయినందువల్ల మొత్తం సంఘసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీ నివాసులు రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్,కార్యదర్శి నిత్య పూజయ్య, పాల్గొనీ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసారు.

## టౌన్‌బ్యాంకులో మొబైల్ బ్యాంకింగ్ సదుపాయాలు

### బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ల విద్యాసాగర్

**మదనపల్లె, నవంబర్ 14 ప్రభాతవార్త :**





సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మెన్

ఇతరవాణిజ్య బ్యాంకుల వలే టౌన్‌బ్యాంకులో కూడా ఇక నుంచి ఖాతాదారులకు మొబైల్ బ్యాంకింగ్ సదుపాయాలు కల్పించేందుకు రిజర్వ్‌బ్యాంకు అనుమతించాయని బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్ తెలిపారు. శుక్రవారం టౌన్‌బ్యాంకు ఆవరణంలో అఖిలభారత సహకార వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ టౌన్‌బ్యాంకు నందు డిజిటిలైజేషన్ ప్రక్రియలో బాగంగా యూపిఐ పేమెంట్స్ అయిన ఫోన్-పే, గూగుల్-పే, పేటిఎం అమలకు రిజర్వ్‌బ్యాంకు అనుమతి ఇచ్చిందన్నారు. ఈ ప్రక్రియ ఈనెలాఖరకు పూర్తి కాగలదని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన తరువాత అన్ని భ్యాంకుల వలే ఖాతాదారులకు అన్ని సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. బ్యాంకు వందేళ్ళు పూర్తి చేసుకొన్న సందర్భంగా ఈనెలాఖరులో శత సంవత్సర ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. డివిజనల్ కోఆపరేటీవ్ అధికారి రోషన్ జమీర్ మాట్లాడుతూ మదనపల్లె టౌన్‌బ్యాంకు వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషకరమన్నారు. బ్యాంకు అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ ఎస్.భాస్కర్‌కుమార్, డైరెక్టర్లు, బ్యాంకు సిఈఓ పివి.ప్రసాద్, మేనేజర్ రవిచంద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## బీహార్లో ఎన్డీఏ విజయంతో సంబరాలు

**ప్రొద్దుటూరు నవంబర్ 14 ప్రభాతవార్త**





బీహార్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అద్భుత విజయాన్ని అందుకున్న నేపథ్యంలో ప్రొద్దుటూరులో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు ప్రొద్దుటూరు పట్టణ బిజెపి అధ్యక్షులు వంకదార నరేంద్ర రావు ఆధ్వర్యంలో పట్టణ కూడళ్లలో బాలసంచ పెంచుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అభివృద్ధి సుపరిపాలనతో కూడిన కొత్త శకం ఇంతటి ఘనవిజయాన్ని అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ సభ్యులు వరుణ్ కుమార్ రెడ్డి బిజెపి నాయకులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి జిల్లా కార్యదర్శి కంభగిరి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు నలదిన్నె కుమారి కార్యదర్శి హరికృష్ణ ఉపాధ్యక్షురాలు రెడ్డి ప్రసన్న చలపతిరావు జ్యోతి వెంకటనారాయణ శివకుమార్ రవితేజ నూకల వెంకటేష్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా

### నీటి ఎద్దడి తీర్చాలంటూ మహిళలు నినాదాలు

**మదనపల్లె, నవంబర్ 14 ప్రభాతవార్త :**



ధర్నా చేస్తున్న మహిళలు

పట్టణ పరిధిలోని 1వ వార్డు అనపగుట్టలో గత పదిరోజులుగా నీటిఎద్దడి నెలకొందని మహిళలు శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. నీటి ఎద్దడి తీర్చాలంటూ మహిళలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ అనపగుట్టలో వాటర్‌మెన్ పనిచేయకపోవడం వల్ల నీటి సరఫరా పూర్తిగా ఆగిపోయిందని దీంతో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. నిరుపేదలు నివసించే అనపగుట్టలో నీటి ఎద్దడి ఉండడం వల్ల ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. మున్సిపల్ బోర్లలో నీరు సంవృద్ధిగా ఉన్నా వాటర్‌మెన్ పనిచేయకపోవడం వల్ల నీటి సమస్య నెలకొందన్నారు. మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి అనపగుట్టలో నీటిసరఫరా చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నీటిసరఫరా కూడా రెండు, మూడురోజులకు ఒక్క పర్యాయం చేయాలని కోరారు. మున్సిపల్ కమీషనర్ స్పందించి అనపగుట్టలోని నీటిసమస్యను తీర్చాలని కోరారు.

## మేథాశక్తిని పెంపొందించేందకు గ్రంథాలయాలు

**కురబలకోట, నవంబర్ 14 ప్రభాతవార్త :**



గ్రంధాలయ వారోత్సవాల్లో అధికారులు

విద్యార్థుల్లో మేథాశక్తిని పెంపొందించేందుకు గ్రంధాలయాలు దోహద పడుతాయని ఎంపిడిఓ గంగయ్య అన్నారు. 58 వ జాతీయ గ్రందాలయ వారోత్సవాలను శుక్రవారం మండల కేంద్రంలోని గ్రంధాలయంలో ప్రారంభించారు. మొదట జవహార్‌లాల్‌నెహ్రూ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ఎంఈఓ ద్వారకనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి చంద్రశేఖర్, ఎంపిపిస్కూల్ హెచ్ఎం ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

## నేటిబాలలే రేపటి పౌరులు

**కురబలకోట, నవంబర్ 14 ప్రభాతవార్త :**



పాఠశాలలో బాలల దినోత్సవం

నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు కోసం కృషిచేసే పౌరులుగా ఎదగాలని ఎంఈఓ ద్వారకనాథ్ ఆకాక్షించారు. శుక్రవారం బాలల దినోత్సవాన్ని కురబలకోట హరిజనవాడ ఎంపిపి స్కూల్‌లో నిర్వహించారు. పండిట్ జవహార్‌లాల్‌నెహ్రూ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. నెహ్రూలో ప్రేమ, శాంతి, సహనం వంటి భావనలు అలవాటు చేసుకొని మంచి పౌరులుగా ఎదగాలన్నారు. ఎంఈఓ సొంత నిధులతో విద్యార్థులకు నోటుపుస్తకాలు, విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులు ఈ సందర్భంగా సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్ఎం రెడ్డిబాషు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాసభలు జయప్రదం చేయండి

**పీలేరు నవంబర్ 14 ప్రభాతవార్త:**

ఈనెల 16వ తేదీ ఆదివారం మదనపల్లిలో జరుగు హలో మాల చలో మదనపల్లి రాష్ట్ర మాల మహానాడు సభను జయప్రదం చేయాలని అంబేద్కర్ వారసులకు మాల పెద్దలకు మాల సోదరులకు మాల అక్కచెల్లెమ్మలకు ఈ సభను జయప్రదం చేయాలని జాతీయ వర్గం ప్రెసిడెంట్ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ యమల సుదర్శనం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సభను జయప్రదం చేయాలన్నారు. రామకృష్ణ సహదేవయ్య హరి గిరి పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా పెట్టుకోండి

**సిద్ధవటం నవంబర్ 14 ప్రభాతవార్త**



పరిసరాలు శుభ్రత పాటించి గ్రామాలు పరిశుభ్రంగా పెట్టుకోవాలని కడప డివిజనల్ పంచాయతీ అధికారి విజయ భాస్కర్ తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటంలోని ఎంపీపీ సభా భవనంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామాల పరిసరాల శుభ్రత కోసం రెండు రోజులుగా పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పరిశుభ్రత తప్పనిసరిగా పాటిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, శుభ్రత పరిశుభ్రత ధ్యేయంగా గ్రామాల్లో ఉన్న అపరిశుభ్రత పూర్తిగా తొలగింపు చేపట్టి గ్రామాన్ని పచ్చదనంతో పెట్టేందుకు పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని సిద్ధవటం మండలంలో కొన్ని గ్రామీణ ప్రాంతాలలో అపరిశుభ్రత తొలగింపు చేపట్టలేదని ఫిర్యాదులు అందుతున్నాయని ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలపై శ్రద్ధ వహించి తొలగింపు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్, స్వయం సహాయ సంఘ సభ్యులు, వీఏవోలు పాల్గొన్నారు.


## మండలపోలీస్ స్టేషన్ ఆకస్మిక తనికీ

**రామసముద్రం నవంబర్ 14 ప్రభాతవార్త**

పోలీస్ స్టేషన్‌ను మదనపల్లి రూరల్ సిఐ సత్యనారాయణ శుక్రవారం తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో నమోదైన పాత కేసులను ఆయన రివ్యూ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పాత నేరస్తులు గత పదేళ్లుగా ఏ పార్టీల్లో ఉన్నారు, ప్రస్తుతం ఏ పార్టీల్లో ఉన్నారు, వారి ఆర్థిక,నేర చరిత్ర ఎలా ఉన్నాయి అనే అంశాలపై ఎస్ఐ రమేష్ బాబు, సిబ్బందితో సమావేశంలో చర్చించారు. పాత నేర చరిత్ర ఉన్నవారిపై కఠిన నిఘా పెట్టాలని, అవసరమైతే ఎమ్మార్వో ఎదుట రెండు లక్షల పూచీకత్తుతో బైండోవర్ చర్యలు చేపడతామని సిఐ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై డి. రమేష్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా బాలల దినోత్సవం వేడుకలు

**రామసముద్రం నవంబర్ 14 ప్రభాతవార్త**



రామసముద్రం మండలం దిన్ని పల్లె సమీపంలోని ఆదర్శ పాఠశాల మరియు మండల పరిధిలో ఎలు పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించడం జరిగింది. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ మాట్లాడుతూ బాలల దినోత్సవం రోజున ప్రతి పిల్లలకు ప్రేమ,గౌరవం, వారి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి వెళ్లాలని పిల్లలే దేశానికి పునాదని పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే దాగి ఉన్నదన్నారు. అలాగే శుక్రవారం మండల పరిదిలోని పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా రామసముద్రం జడ్పీ హైస్కూల్, తూర్పు పాఠశాల,మట్లవారిపల్లె జడ్పీ హైస్కూల్, అరికల చెంబకూరు,బ్ల్యూమింగ్ రోజ్ ఇంగ్లిష్ మీడియం స్కూల్,కేసీ పల్లె జడ్పీ హైస్కూల్ లలోని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమం ఆటలుపోటీలు,వక్రుత్వ వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ కు పిల్లలంటే ఎంతో ప్రాణమని, ఆనాడు వారు పిల్లలతో ఎక్కువ సమయం గడిపే వారిని ఆనాడే నవంబర్ 14 ను బాలల దినోత్సవంగా ప్రకటించడం జరిగిందిన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ హెచ్ ఎం చిట్టిబాబు,వెంకటరమణ నాయుడు, తూర్పుపాఠశాల హెచ్ ఎం హేమలత,నాగరాజ ఉపాధ్యాయులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లివిరిసిన మత సామరస్యం

### - అయ్యప్పలకు భిక్ష ఏర్పాటు చేసిన ముస్లిం సోదరులు

**గాలివీడు, నవంబర్ 14(ప్రభాతవార్త):**



మండల కేంద్రంలో మత సామరస్యం వెల్లి విరిసేలా పెద్దచెరువు కట్ట మీద శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారులకు ముస్లిం సోదరులు భిక్ష ఏర్పాటు చేశారు. మిట్టపల్లి గోపీకృష్ణారెడ్డి, అమీన్ (మెడికల్ స్టోర్) వారి సౌజన్యంతో శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమంలో అయ్యప్పలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా మతసామరస్యంతో సోదరభావాన్ని పెంపొందిస్తూ పవిత్ర కార్తీకమాసంలో అయ్యప్పస్వామి మాల ధారులకు భిక్షను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఎంతో కఠోరమైన అయ్యప్ప దీక్ష చేస్తున్న భక్తులకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని ముఖ్య అతిథి మైనార్టీ యువ నాయకులు నిజాముద్దీన్ అభిప్రాయ పడ్డారు. కుల మతాలు వేరైనా మానవత్వంతో సమభావనతో మెలగాలని కోరారు. ఈ కర్యాక్రమంలో సమీర్, వినోద్, నాయుడు, అంజాద్‌బాషా, హలీమ్, యూనిస్, సలీం, అజీజ్, జైద్ లతీఫ్, యూసుఫ్, జైరాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, హోటల్ నాయుడు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## పీలేరులో ఘనంగా బాలల దినోత్సవం

**పీలేరు నవంబర్ 14 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు

దేశ మొదటి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ 136వ జయంతిన పురస్కరించుకుని పీలేరులో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో బాలల దినోత్సవం వైభవంగా జరిగింది. అదేవిధంగా పట్టణంలోని శాఖా గ్రంధాలయంలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా పరిషత్ ప్రధాన ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు పి. ప్యారూఖాన్, తెలుగు పండితులు భాస్కర్, శాఖ గ్రంథాలయాధికారి అమర్నాథ్, ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు బజార్ల ఏర్పాటుకు చర్యలు

**పీలేరు నవంబర్ 14 ప్రభాతవార్త:**



స్థలాన్ని పరిశీలిస్తున్న డీడియం లావణ్య

రాయలసీమ 8 జిల్లాల పరిధిలోని 55 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నూతనంగా రైతు బజార్ల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కడప డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ పసుపులేటి లావణ్య అన్నారు. శుక్రవారం ఆమె పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీని సందర్శించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని వారపు సంత పక్కన రూ.26 లక్షలతో నిర్మించనున్న రైతు బజారు స్థలాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ కడప రీజినల్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలోనూ రైతు బజార్లు ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు. రైతు బజార్లు లేని చోట్ల ప్రభుత్వ స్థలాలు ఏ మేరకు ఉన్నాయో స్థల పరిశీలన చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం కొన్నిచోట్ల జిల్లా కలెక్టర్ స్థలాలు కూడా కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది కడప రీజినల్ పరిధిలోని ఎనిమిది జిల్లాల్లోనూ రూ.145 కోట్ల రుసుము వసూలు చేయాలన్న లక్ష్యానికి గాను ఇప్పటి వరకు రూ. 69 కోట్లు వసూలు చేసి 47 శాతం లక్ష్యాన్ని సాధించామన్నారు. ఈ లక్ష్యసాధనలో అన్నమయ్య జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, రూ. 9 కోట్ల రుసుము వసూలు లక్ష్యానికి గాను ఇప్పటివరకు రూ.6.5 కోట్లు వసూలు చేసి, 73 శాతం లక్ష్యాన్ని సాధించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఏడి త్యాగరాజు పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పురం రామమూర్తి, కార్యదర్శి హరినాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయం

**పులివెందుల, నవంబర్ 14, ప్రభాత వార్త :**





సంబరాలు చేసుకుంటున్న భాజపా నాయకులు

బీహార్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడం పట్ల పులివెందులలోని భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. శుక్రవారం పూలంగళ్ళు సర్కిల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో మిఠాయిలు పంచుతూ బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ పాలనపట్ల బీహార్ ప్రజలు మరోసారి విశ్వాసం వ్యక్తం చేశారనీ,మోడీ సంక్షేమ పథకాల పట్ల మోదీ బడుగు బలహీన పీడిత వర్గాల కోసం చేస్తున్నటువంటి కృషి పట్ల విశ్వాసం వ్యక్తం చేసి గెలిపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి అలాగే జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి మండల అధ్యక్షులు నవీన్ కుమార్ మాజీ అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేష్ రెడ్డి మాజీ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్, శ్రీరాములు, బిజెపి లక్ష్మయ్య ,వాజ్పేయి, విజయలక్ష్మి, అనిల్, పగడాల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన కార్పెంటర్ మృతి

**మదనపల్లెక్రైమ్, నవంబర్ 14 ప్రభాతవార్త.**

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్పెంటర్ జాకీర్ హుస్సేన్ శుక్రవారం మృతి చెందాడు. రెండో పట్టణ పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లె పట్టణం సైదాపేటకు చెందిన జాఫర్ హుస్సేన్ కుమారుడు జాకీర్ హుస్సేన్ (38) కార్పెంటర్ పని చేసుకుంటూ జీవనం చేస్తున్నాడు. ఇతనికి భార్య షాహీరా, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా ఈనెల 11వ తేదీ స్థానిక బికేపల్లి కాలనీలో ఓ ఇంటికి కార్పెంటర్ పనులు చేయడానికి ద్విచక్ర వాహనంలో వెళ్ళాడు. అక్కడ పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలోని చంద్రకాలనీ బైపాస్ రోడ్‌లో కారు వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జాకీర్ హుస్సేన్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజారెడ్డి తెలిపారు.

## నిమ్మనపల్లిలో బాలల దినోత్సవం

**నిమ్మనపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త**



బాలల దినోత్సవం సందర్భంగా మోడల్ ప్రైమరీ పాఠశాల నిమనపల్లి నుండి పండిట్ జవహర్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీ నారాయణ ప్రధానోపాధ్యాయులు ఎమ్ భాస్కరన్ పాఠశాల సిబ్బంది, గురప్ప భాస్కర్ సుధాకర్, మాధవి చిన్నారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించడం జరిగింది మరియు గత మాసంలో పాఠశాలకు నూరు శాతం హాజరైన చిన్నారులకు బహుమతులను ఎంఈఓ చేతుల మీదగా అందించడం జరిగింది.

# విజ్ఞాన వికాసానికి గ్రంథాలయమే వేదిక





**కడప నవంబర్ 14 ప్రభాతవార్త**

గ్రంథాలయాలు కేవలం పుస్తకాలను భద్రపరిచే భాండాగారాలు కావని, అవి విజ్ఞాన వికాసానికి వేదికలని జిల్లా సమాచార శాఖ అధికారిని బి.పద్మజ అభివర్ణించారు. శుక్రవారం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జిల్లా సమాచార శాఖ అధికారిని పద్మజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణములో జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార శాఖ అధికారిని పద్మజ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అందుబాటులో ఉన్నప్పటికీ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే శక్తి ఒక్క పుస్తక పఠనానికి మాత్రమే ఉందన్నారు. సెల్‌ఫోన్లు, టీవీల్లో ఎన్నోరకాల వైవిద్య భరితమైన సమాచారం అందుబాటులోకి వస్తున్నా, గ్రంథాలయాలు, పుస్తక పఠనం ద్వారా లభించే విజ్ఞానం ఎన్నటికీ మరిచిపోలేనిదన్నారు. ప్రతీ విద్యార్థి విధిగా కొంత సమయాన్ని గ్రంథాలయంలో గడపాలని సూచించారు. మాతృభాషను ప్రేమించాలని పిల్లలకు సూచించారు. మాతృభాష పై పట్టు సాధిస్తే ఇతర భాషలు సులభంగా అర్థమవుతాయని అన్నారు. జిల్లా గ్రంథాలయంలో ఆధ్యాత్మిక, చారిత్రక, పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలతో పాటు వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహనీయుల జీవిత చరిత్రలను అధ్యయనం చేసి, ఉన్నత వ్యక్తిత్వాన్ని రూపుదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు. సాయంత్రం 3.00 గంటలకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఫాన్సీ డ్రెస్ మరియు పాటల పోటీలు నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా షమీరు బాష, సి. మంజుల వాణి గంగాధర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎలిశెట్టి పవన్‌కుమార్, ఏంఈఓ రఫిక్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ పి.రాజకుమార్, గ్రంధాలయ అదికారులు జి. రాజకుమార్, సురేష్, నవాబ్ జాన్, జేమ్స్, సుబ్బమ్మ, రామప్రతాప్, శేఖర్, వెంకటరమణ, గౌస్, ఇబ్రాం సాహెబ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బావి భారత పౌరులుగా ఎదగాలి




**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త**

నేటి బాలలే రేపటి పౌరులు భావి భారత పౌరులుగా ఎదగాలని ఎంఈఓ చక్రే నాయక్ పేర్కొన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో నెహ్రూ చిత్రమైన పూల మాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నేతాజీ పిల్లలంటే ఎంతో ఇష్టంగా భావించేవారు అని ఆయన పుట్టినరోజున బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. అనంతరం ఏపీ మోడల్ స్కూల్ జడ్పీ బాలల పాఠశాల బాలికల పాఠశాల కస్తూర్బా గురకల పాఠశాల అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉర్దూ హైస్కూల్లో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 వెంకటసుబ్బయ్య ప్రిన్సిపల్ వరాల రమేష్ నాగలక్ష్మి రమేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజ

### దేవస్థాన చైర్మన్ కొవ్వూరు రమేష్ రెడ్డి వెల్లడి



**ప్రొద్దుటూరు నవంబర్ 14 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు పట్టణం పెన్నా నది తీరాన వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఈనెల 16 నుండి డిసెంబర్ 26 వరకు మండల పూజలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ కొవ్వూరు రమేష్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్మించిన 30 ఏళ్ల నుండి ప్రతి సంవత్సరం మండల పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ఈనెల 16 నుండి డిసెంబర్ 26 వరకు మండల పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పూజలలో భాగంగా ప్రతిరోజు స్వామివారికి అభిషేకములు అర్చనలు రథోత్సవం మరియు మధ్యాహ్నం భోజనం వసతి రాత్రి బిక్ష ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో గత మెన్నడు లేని విధంగా సుమారు 38 రోజులపాటు పడిపూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈనెల 30న ఉదయం 9 గంటలకు లక్షార్చణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. అలాగే డిసెంబర్ 12న శుక్రవారం గ్రామోత్సవం నిర్వహిస్తున్నామన్నారు ఈ గ్రామోత్సవంలో అనేకమంది మహిళామణులతో డప్పు వాయిద్యాలతో పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రొద్దుటూరు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇప్పటికే 6500 మంది స్వామి మాల ధరించినట్లు తెలిపారు. ఈ రెండు రోజులలో సుమారు తొమ్మిది నుండి పదివేల వరకు స్వామి మాల ధరించనున్నట్లు వివరించారు. ఈ మండలం రోజులలో ఆ శక్తివంతమైన శ్రీధర్మ శాస్త్ర హోమం జరుగుతుందన్నారు ప్రతిరోజు భక్తులకు మధ్యాహ్నం దీక్ష మరియు రాత్రి బిక్ష కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణం మరియు పరిసర ప్రాంతాలతో పాటు జిల్లా నలుమూలల నుండి భక్తాదులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రుడు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం కార్యదర్శి నటకల సతీష్ కుమార్ ఆరవేటి సుబ్బయ్య అమృతేశ్వర స్వామి ఉపాధ్యక్షులు వల్లంకొండు మనోహర్ అయ్యప్ప స్వామి దేవాలయం పూజారి నాగేంద్ర శర్మ, శ్రీ అమృతేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలు

**మదనపల్లె, నవంబర్ 14 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలాంటివారని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ టౌన్‌హాలులో నియోజకవర్గంలోని నిమ్మనపల్లె మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలంతా గ్రూపులు విడనాడి ఐక్యంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా టిడిపి జెండా ఎగురవేయాలన్నారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు, నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం 17నెలల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నారన్నారు. గ్రామాల అభివృద్ధికి కూడా ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పార్టీ పరిశీలకులు గురుమూర్తి, సురేష్‌లు మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం సూచనల మేరకు ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సింధూ ఆపరేషన్ విజయవంతంపై ఏర్పాటు చేసిన సైనిక విగ్రహానికి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఉపాధ్యాయులు

**గాలివీడు, నవంబర్ 14(ప్రభాతవార్త):**



ప్రభుత్వం నిర్వహిస్తున్న సివిల్ సర్వీసెస్ స్పోర్ట్స్ టోర్నమెంట్‌లో భాగంగా 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరిగిన జిల్లా స్థాయి ఎంపికలలో క్రికెట్ విభాగంలో గాలివీడు మండలంలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులు డేరంగుల రామేశ్వర్, మడితం రమణయ్య, పి.సురేష్‌కుమార్‌లు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారులు పి.నాగరాజు, వి.శ్రీనివాసులు తెలిపారు. వీరు ఈ నెల 19వ తేదీ నుండి 22వ తేదీల వరకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న స్టేట్ లెవెల్ ఎంపిక పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను ఎంఈఓలు అభినందించారు.

## డైట్‌లో ఘనంగా బాలల దినోత్సవం



**రాయచోటి నవంబర్ 14 ప్రభాతవార్త**

స్వర్గీయ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నిర్వహించే బాలల దినోత్సవాన్ని రాయచోటి లోని డైట్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం తెలిపారు. మొదట జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి డిఈఓ అధ్యాపక బృందంతో కలిసి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ బాలలహక్కులు, విద్య, పిల్లల సంక్షేమం గురించి అవగాహన పెంచడానికి భారతదేశంలో బాలలదినోత్సవాన్ని జరుపుకోవాలని జరుగుతోందన్నారు. నాణ్యమైన చదువుల ద్వారానే మానవాభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వకృత్వ పోటీలలో గెలుపొందిన ఛాత్రోపాధ్యాయులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ మడితాటి నరసింహారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి



కేక్ కట్ చేస్తున్న డివైఇఓ లోకేశ్వర్ రెడ్డి


**పీలేరు నవంబర్ 15 ప్రభాతవార్త;**

విద్యార్థులు క్రమశిక్షణతో విద్య నభ్యసించాలని మదనపల్లి ఉప విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి, పీలేరు మండల విద్యాశాఖ అధికారి 2 పద్మావతి అన్నారు. శుక్రవారం పీలేరు పట్టణంలో నీ ప్రధాన మాడల్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించి ఆరు కిలోల కేకును కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సద్దల రాజేశ్వరి, ఉపాధ్యాయులు చాముండేశ్వరి, శెట్టి సుబ్రమణ్యం ,రాణి, మంజుల, వెంకటరమణ, అరుణకుమారి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి, అభినందించారు.

## ఘనంగా అంబల పూజ మహోత్సవం

**రామసముద్రం, నవంబర్ 14 ప్రభాతవార్త**

రామసముద్రం మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయితీ తిరుమల రెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం అంబలపూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి అయ్యప్ప స్వామి ఆలయంలో విద్యుత్ దీపాలంకరణ, పచ్చని తోరణాలతో ముస్తాబు చేశారు, మాలదారణలో అయ్యప్ప స్వాములు నియమ నిష్టాలతో అంబళంను అరటి కొమ్మలను తెచ్చి మహా గణపతి, సుబ్రహ్మణ్యం స్వామి, అయ్యప్ప స్వామి ఆలయాలు మండపాలను అరటి పిల్లలతో అలంకరణ చేశారు. మండలం లోని పలు గ్రామ అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామి అభిషేకలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదలు అందించి, అన్నదాన కార్యక్రం నిర్వహించారు. ఈ పూజలో అయ్యప్ప భజనలు భక్తులను అకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో గురుస్వామి రెడ్డిస్వామి, నరసింహులు, అయ్యప్ప, వి ఆర్ ఏ హరినాథ్, కృపాకర్, హరిష్ మంజునాథ్ శివశంకర్ నాయుడు, శ్యామప్ప, మీ సేవ శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, హరి శివాచారి,, చిన్ని, శంకర్, చంద్ర, శివ, ప్రభాకర్, శంకర్, ప్రతాఫ్ శ్రీహరి, శివయ్య, మట్లవారి పల్లె, నడింపల్లె స్వాములు తదితరులు కార్య నిర్వాహకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## బేస్ బాల్, హ్యాండ్‌బాల్ సాఫ్ట్‌బాల్ జిల్లా జట్లలో స్థానం

**సుండుపల్లె, నవంబర్ 14, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి సెలెక్షన్‌లలో సత్తా చాటి రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న క్రీడలకు ఉమ్మడి కడప జిల్లా జట్లలో స్థానం సాధించారు. అండర్ 14బేస్ బాల్ జిల్లా జట్టులో నాగ చైతన్య, అండర్ 17 విభాగంలో సంధ్య, హ్యాండ్ బాల్ అండర్ 14లో ఆఫీఫా, చంద్రప్రియ, దీపిక లు ప్రధాన జట్టుకు ఎంపిక కాగా స్టాండ్ బై గా జైబా, అండర్ 17 జట్టుకు అహనా ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షకీరా బేగం, ఫిజికల్ డైరెక్టర్ రాధారాణి తెలిపారు. అన్నమయ్య జిల్లా కేంద్రంలోని మాసా పేట ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఎంపికలలో తమ పాఠశాల బాలికలు ప్రతిభ కనబరచి జిల్లా జట్లలో స్థానం సాధించడం అభినందనీయమన్నారు. బేస్ బాల్ అండర్ 17 రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 26నుంచి నంద్యాలలో, 29 నుంచి అండర్ 14బేస్ బాల్ పోటీలు చిత్తూరు జిల్లా పలమనేరులో, అండర్ 14హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలు కలికిరి లో జరుగుతాయని ఫిజికల్ డైరెక్టర్ రాధారాణి తెలిపారు. సాఫ్ట్ బాల్ అండర్ 14 జట్టుకు నాగ చైతన్య, షర్మిల, స్టాండ్ బైలు గా పుష్పాంజలి, వర్షిత ఎంపికయినట్లు పేర్కొన్నారు. సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయి అండర్ 14పోటీలు ఈనెల 22నుంచి పులివెందులలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## కబ్జా కోరల్లో జమ్మికుంట చెరువు



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**పీలేరు నవంబర్ 14 ప్రభాతవార్త:**

పీలేరు పట్టణం తిరుపతి రోడ్డు మార్గం శశి హాస్పిటల్ ప్రక్కన గల జమ్మికుంట చెరువును ఆక్రమించి అనధికార లేఅవుట్స్ వేశారని శుక్రవారం డివిఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లాల అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు వారు మాట్లాడుతూ తిరుపతి రోడ్ మార్గంలో శశి హాస్పిటల్ పక్కన ఉన్న జమ్మికుంట ప్రభుత్వ భూమి ఆక్రమణలు మరియు అక్రమ లేఅవుట్లపై తక్షణ విచారణ జరిపి భూమిని స్వాధీనపరచుకోవాలి. జమ్మికుంట ప్రాంతం ఎన్నేళ్లుగా ఆవులు, మేకలు మరియు ఇతర పశువులకు నీటి కుంటగా ఉపయోగంలో ఉందని ప్రజలందరికీ తెలిసి అది ప్రభుత్వ భూమి ఇటీవలి కాలంలో కొందరు వ్యక్తులు ఈ ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి రహదారి వేసే పనులు చేపట్టి, భూమిని తమ స్వంత లేఅవుట్లుగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని రెవెన్యూ అధికారులు విచారణ జరిపి భూమిని ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృతేజ. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుబ్బ శ్రీకాంత్. మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ ఎన్ఎస్‌యు వై నాయకులు సంపత్. వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జీవనశైలిలో మార్పులు మధుమేహ వ్యాధి నివారణే కీలకం




**మైదుకూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, నేటి సమాజంలో వేగంగా వ్యాపిస్తున్న మధుమేహంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఒత్తిడిని తగ్గించేందుకు ధ్యానం చేయడం, ప్రతిరోజూ కనీసం 7,000 అడుగులు నడవడం అలవాటు చేసుకోవాలన్నారు. జంతు శాస్త్ర అధ్యాపకులు డా. నరసింహారావు విద్యార్థులతో ఇన్సులిన్‌ను కనుగొన్న నోబెల్ బహుమతి గ్రహీత బాంటింగ్ జయంతిని ప్రపంచ మధుమేహ దినోత్సవంగా జరుపుకోవడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి వ్యాధి వ్యాప్తిని తగ్గించవచ్చన్నారు. వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ మధుమేహంపై మాట్లాడుతూ వంశపారంపర్యంగా వచ్చే అవకాశం ఉన్నందున, ఇన్సులిన్ లోపాన్ని నివారించడానికి ప్రోటీన్లతో కూడిన ఆహారాన్ని, తాజా పండ్లు – కూరగాయలను ఆహారంలో కలుపుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డా. పి.వి. కృష్ణారెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పాలిశ్ చేసిన ధాన్యాలు, ప్రాసెస్ చేసిన ప్యాకెట్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వినియోగం మధుమేహానికి ప్రధాన కారణమని, పిల్లలు వీటి నుండి దూరంగా ఉండేందుకు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పీచుపదార్థాలు, ప్రోటీన్లు కలిగిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని, చాక్లెట్లు, బిస్కెట్లు, ఐస్‌క్రీములు, అధిక చక్కెరల పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. చరిత్ర అధ్యాపకులు డా. రామేశ్వర్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు మహిళలు వంట విధానంలో ఆరోగ్యకరమైన పద్ధతులను పాటించడం ద్వారా కుటుంబ ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హరిత గ్రామంపై శిక్షణ కార్యక్రమం



**పెండ్లిమర్రి, నవంబరు 14, ప్రభాతవార్త:**

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా శుక్రవారం థీమ్ 5 పరిశుభ్రమైన మరియు హరిత గ్రామం గురించి మండలంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి మరియు ప్రిన్సిపల్ డి.పి.ఆర్.సి శ్రీమతి ఓబులమ్మ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిపించడం జరిగింది. అలాగే ఎస్‌డబ్ల్యూపీసీ యొక్క నిర్వహణ గురించి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీఓటీ నాగేశ్వరరావు, ఎంపీడీవో బీవీ జగన్‌మోహన్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో బి.రామసుబ్బారెడ్డి, పంచాయతీ వీఓఏల ప్రెసిడెంట్ మరియు వైస్ ప్రెసిడెంట్, సెల్ఫ్ గ్రూప్ సభ్యులు హాజరై ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయడం జరిగింది.

## క్లీన్ అండ్ గ్రీన్ పై అవగాహన

**దువ్వూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులోని వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు క్లీన్ అండ్ గ్రీన్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పరిశుభ్రత చర్యలు చేపట్టే విధంగా మహిళా సంఘాల సభ్యులు కృషి చేయాలన్నారు. గ్రామంలో పరిశుభ్రత చేపడితే ఎటువంటి రోగాలు రావని అందువల్ల పరిశుభ్రత చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.



## పచ్చదనం, పరిశుభ్రతతోనే సుస్థిరాభివృద్ధి..



**బ్రహ్మంగారిమఠం నవంబర్ 14 ప్రభాతవార్త**

గ్రామాలలో పచ్చదనం ,పరిశుభ్రతతోనే ప్రజలకు స్థిర అభివృద్ధి కలుగుతుందని ఎంపీడీవో రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ సభా భవనంలో మండలంలోని ఎస్ హెచ్ జి మెంబర్స్ మరియు వి ఏ ఓస్ లకు ఎంపీడీవో ఆధ్వర్యంలో థీమ్ 5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ అనే అంశంపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సుస్థిరత అభివృద్ధికి మంచి ఆదాయ వనరులకు గ్రామపంచాయతీలు కీలకమన్నారు. సొంత ఆలోచనలతో స్థానికంగా ఆదాయ వనరులను సమకూర్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం ప్రతి మండలంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి నరసయ్య, డిప్యూటీ ఎంపీడీవో వెంకటసుబ్బయ్య, వెలుగు ఏపిఎం ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**బద్వేల్ అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రదీప్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శుక్రవారం బాలల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్, మహిళా పోలీసులు మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబరు 1098 యొక్క ప్రాముఖ్యత , గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ , విద్య యొక్క ప్రాముఖ్యత, బాల కార్మికులు, బాల్యవివాహాలు మొదలైన వాటికి సంబంధించి అవగాహన కల్పించారు. అనంతరం బాలల దినోత్సవం ఎందుకు నిర్వహిస్తున్నాము, మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ గొప్పతనాన్ని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ మహేశ్వర్ రెడ్డి, ఐ సిడీఎస్ సూపర్వైజర్, మహిళా పోలీసులు మీనా, తేజస్వి ,కవిత, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల పాత్ర కీలకం



**రాజుపాళెం, నవంబర్ 14, ప్రభాతవార్త:**

గ్రామాలలో స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమంలో వెలుగు మహిళా సంఘాల పాత్ర కీలకమని ఎంపీడీవో రామనాథరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన శుక్రవారం మండల పరిధిలోని అన్ని గ్రామాల మహిళా సంఘాల సభ్యులు ఒక్కో సంఘం నుండి నలుగురు చొప్పున, మరియు మండల సమాఖ్య, గ్రామ సమాఖ్య సభ్యులు ఆనిమేటర్లుతో ఏపిఎం సుజాత ఆధ్వర్యంలో సమావేశం జరిగినది. ఈ సమావేశంలో మహిళా సంఘాల సభ్యులను ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్యము కార్యక్రమంలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తూ బాధ్యతగా స్వచ్ఛత పరిశుభ్రత పచ్చదనం నెలకొల్పుటలో తమ వంతు కృషి చేయాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమంలో మహిళలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి షాకీర్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సానపురెడ్డి నాగ ఓబుళమ్మ సేవలు చిరస్మరణీయం

### : మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి




**బద్వేలు అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త :**

మంచితనానికి మారుపేరుగా ఉంటూ అందరినీ చిరునవ్వుతో ప్రేమ అప్యాయతగా పలకరించే సానపురెడ్డి నాగ ఓబుళమ్మ సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సానపురెడ్డి నాగ ఓబుళమ్మ 4వ వర్ధంతిని ఆమె కుమారులు సానపురెడ్డి రామగోపాల్‌రెడ్డి, రాధాక్రిష్ణారెడ్డిల ఆధ్వర్యంలో వారి స్వగ్రామమైన బోవిళ్లవారిపల్లె గ్రామంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చుట్టుపక్కల గ్రామాలలోని అనేకమంది మహిళలకు చీరలు వితరణతోపాటు పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పెన్షనర్స్ కార్యాలయంలో పెన్షనర్స్ సంఘం కార్యాలయ అధ్యక్షులు, ప్రెసిడెంట్ రామసుబ్బారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఆనందరావు, సెక్రటరీ బ్రహ్మయ్యలు పేర్కొన్నారు ట్రెజరర్ గంగన్నలతో పాటు పలువురు ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి ఘన నివాళులర్పించిన అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డితో పాటు పలువురు మాట్లాడుతూ సానపురెడ్డి రామగోపాల్‌రెడ్డి, రాధాక్రిష్ణారెడ్డి వారి తల్లిదండ్రి వర్ధంతి పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి జన్మనిచ్చిన తల్లిదండ్రులను గుర్తుపెట్టుకుంటూ, వారి పేరుతో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. మృతిచెందిన నాగ ఓబుళమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్థిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సానపురెడ్డి మనోహర్ రెడ్డి, వారి బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, పలువురు నాయకులు, ప్రముఖులు పాల్గొని ఘన నివాళులర్పించారు. ఈ కార్యకమ్రంలో పెన్షనర్స్ కార్యాలయ పుల్లయ్య, చెన్నరాయుడు, రామయ్య, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, నారాయణరెడ్డి, పిచ్చయ్య, జి.వి. గ్రేసియస్, ఆశీర్వాదము, సుబ్బరాయుడు, రామసుబ్బయ్య, నారాయణరెడ్డి, పుల్లంరాజు, బాల ఓబుళయ్య, కె.రామసుబ్బయ్య, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడిలో బాలల దినోత్సవం

**దువ్వూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన దువ్వూరులోని 4 అంగన్ వాడి కేంద్రాలలో జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేశానికి జవహర్ లాల్ నెహ్రూ చేసిన సేవలను బాలలకు తెలియజేశారు. నెహ్రూకు బాలలు అంటే ఇష్టమని అందువల్ల నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాలురకు దేశ నాయకుల వేషధారణలో కనిపించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.